ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

30-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 59 పేజీలు: 10+4 వెల: 6.50


## అనర్హతవేటుతో పతుల స్థానంలో సతుల పోటీ

5లో

## అవసరమైతే 'అగ్నిపథ్'ను మార్చేస్తాం: రాజ్‌నాథ్

# మంచి చేసిన ప్రభుత్వానికి రాఖీ కట్టండి

### నేను మీకోసం 130 సార్లు బటన్ నొక్కా..మీరు రెండు సార్లు నొక్కండి

### పొత్తుల పార్టీలకు గుణపాఠం చెప్పండి

### 175 అసెంబ్లీ, 25 ఎంపి సీట్లు టార్గెట్

### మళ్లీ సిఎంగా ఎమ్మిగనూరు వస్తా: 'మేమంతా సిద్ధం' సభలో సిఎం జగన్




శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన 'సిద్ధం' సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**ఎమ్మిగనూరు, మార్చి 29 ప్రభాతవార్త:** మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి. పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపి ఒక్కటే. రూ.2లక్షల70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం.ఇంత మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నా. చంద్రబాబు హయంలో ఒక్క రూపాయి అయినా వేశారా..?ప్రతి పక్షాలు మోసాలను నమ్ముకున్నాయి. చేసిన మంచిని మాత్రమే మేం నమ్ముకున్నాం అని సీఎం జగన్ ఎమ్మిగనూరు నందు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అధ్యక్షులు సిఎం జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర మొదలు పెట్టారు. ఈరోజు ఒక మహా సముద్రంలా కనిపిస్తుంది అంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తన ఒక్కడిపై యుద్ధానికి ప్రతిపక్షాలన్నీ కలసి కట్టుగా వస్తున్నా యని పేర్కొన్నారు. మీ బిడ్డను ఆశీర్వదించడం కోసం మీరంతా రావడం పూర్వజన్మసుకృతం..అవ్వాతాతలందరికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అదేవిధంగా మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పొత్తులను, జిత్తులను, మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? పెత్తందార్లను ఓడించేందుకు నేను సిద్ధం..మీరంతా సిద్ధమా..? సిద్ధమైతే అందరూ చేతులు ఎత్తి సమాధానం చెప్పాలని జగన్ చెప్పడంతో కార్యకర్తలు పెద్దఎత్తున చేతులు ఎత్తి మేము కూడ సిద్ధమే అంటూ నినాదాలు చేశారు. 58నెలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మనం చేసిన మంచి కొనసాగాలని ప్రతి గుండె కోరుకుంటోంది. పేదలంతా ఒక వైపు, పెత్తం దారులు మరో వైపు. పేదల వ్యతిరేకులకు ఓడించండి..మీ బిడ్డను గెలిపించండి అంటూ సిఎం జగన్ పిలుపునిచ్చారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేషన్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం.పిల్లల చదువు గురించి గతంలో ఏపాలకులు

>>2

# టిడిపిది విజన్.. వైఎస్సార్సీపీది పాయిజన్



శుక్రవారం బనగానపల్లె 'ప్రజాగళం' సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**బనగానపల్లె ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విజన్ అయితే వైఎస్సార్సీపీది మాత్రం పాయిజన్ అని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. ముందుగా నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గల కాట్రెడ్డి లేఔట్ నందు ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుల మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితర టిడిపి ముఖ్యనాయకులు చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పెట్రోల్ కూడలికి చేరుకుని టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన బహిరంగసభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అమరావతిని రాజధానిగా అంగీకరించిన సైక్కోజగన్ అధికారంలోకి వచ్చాక మూడురాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు.అలాగే కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తానని చెప్పి చేశాడని ఆయన ప్రశ్నించారు. అలాగే ప్రజలపై జే ట్యాక్స్ పేరుతో వారి జేబులను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా జే బ్రాండ్స్ పేరుతో కల్తీమద్యాన్ని అందించివారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అయితే దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకు టిడిపిని స్థాపించడం జరిగిందన్నారు. పేదవారి జానెడుపొట్ట నింపేందుకు కిలోబియ్యంరూ.2లకు అందించిన ఘనత టిడిపికి దక్కుతుందన్నారు.పేదలకు సంక్షేమం, అభివృద్ధినిమొట్టమొదటిసారిగాపరిచయంచేసిందే టిడిపినేనని

>>2

### కర్నూలును న్యాయ రాజధాని చేశావా జగన్?

### మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడిన సిఎం

### జే టాక్స్ పేరుతో ప్రజల జేబులు కొల్లగొట్టారు

### అధికారంలోకి వస్తే బనగానపల్లె పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తా

### 'ప్రజాగళం' బహిరంగసభలో విపక్షనేత చంద్రబాబు



# అగ్నిగుండంలా రాష్ట్రం

### భారీగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో అగ్నిగుండంగా మారింది.రాష్ట్రంలో శుక్రవారం వివిధప్రాంతాల్లో సగటు పగటి ఉష్ణోగ్రతలు సగటున 44డిగ్రీలు నమోదయ్యాయి. అనంతపురం,కడప,కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న పరిస్థితి ఉంది. విజయవాడ, ఏలూరు, ఒంగోలు,రాజమండ్రి ప్రాంతంలోను 43 నుంచి 44 డిగ్రీలవరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి, మార్చినెల్లోనే ఇంతగా ఎండలు ఉండటంతో ప్రజలు బెంబేలు ఎత్తున్నారు.ఎండలకు తోడు విపరీతమైె స్థాయిలో వడగాలులు ఇబ్బంది పెడుతున్నాయి. ఎండల తీవ్రత అధికంగా ఉంది. శుక్రవారం కడప జిల్లాలోని 13, నంద్యాల జిల్లాలో 9, కర్నూలు జిల్లాలో రెండు, పార్వతీపురం

>>2

# నేటి నుంచి పవన్ 'వారాహి' యాత్ర

### పిఠాపురం నుంచే ప్రారంభం

### 21 అసెంబ్లీ, రెండు ఎంపి సీట్లలో పోటీ

### ఇంకా ప్రకటించవలసి ఉన్న కొందరు అభ్యర్థులు



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల పర్యటనకు సన్నద్ధమవుతున్నారు.ఇందుకు అనుగుణంగా ఆయన "వారాహి విజయబేరీ"యాత్రను ప్రారంభిస్తునారు.ఈ యాత్ర ద్వారా ఆయన ఈ నెల30నుంచి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారు.ఆయన పోటీ చేస్తున్న శాసనసభా నియోజకవర్గం పిఠాపురం సిగ్మెంట్ పరిధి నుంచే పవన్ తనవారాహి విజయబేరీ ప్రచార కార్యక్రమానికి నాంది పలుకుతారు. చేబ్రోలు రామాలయం సెంటర్‌లో సాయంత్రం 4గంటలకు ఆయన తొలి సభను నిర్వహిస్తారు.సభానంతరం ఆయన ప్రచార యాత్ర కొనసాగుతుంది.పిఠాపురంలో తాము ఘన విజయం సాధిస్తామని పవన్ ఇప్పటికే దీమా వ్యక్తంచేసారు.ఈ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మేజార్టీతో గెలుస్తానని ఆయన ప్రకటించారు.టిక్కెట్లు దక్కని టీడీపీ అసమ్మతినేత వర్మతోను ఆయన చర్చలు సాగించారు.ఆయనను తనకు అనుకూలరీతి వ్యవహరిస్తారని పవన్ ప్రకటించారు.పిఠాపురంలో వైకాంగ్రెస్ అభ్యర్ధి పత్తా లేకుండా పోతారని ఆయన మాట్లాడారు.పవన్ ప్రచార కార్యక్రమాల్లో భద్రతా వ్యవహారాల సమన్వయకర్తలుగా అందె నరేన్, మిథిల్‌జైన్‌లను నియమించినట్లు జనసేన రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది. జనసేన ఈ ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్దానాల్లోను,రెండు ఎంపీ స్ధానాల్లోను పోటీ చేస్తోంది.ఆ పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్ధిగా ఉదయ్‌ను ప్రకటించింది.మచిలీపట్టణంకు వల్లభనేని బాలశౌరిని ప్రకటించిందిగాని, ఇంకా ధృవీకరించలేదు.అవనిగడ్డ, పాలకొండ,విశాఖ దక్షణస్ధానాలకు అభ్యర్ధులను జనసేన ఖరారు చేయాల్సింది.ఈ సాయంత్రానికి ఈ మూడు స్దానాల అభ్యర్ధులను ఖరారు చేసే అవకాశం ఉంది.లేని పక్షంలో శనివారం వెల్లడి చేస్తారు.మచిలీ పట్టణం పార్లమెంటు నియోజకవర్గం నుంచి తన అన్న నాగేంద్రబాబు(నాగబాబు)ను పోటీ నిలపాలనే ఆలోచనలో పవన్ ఉన్నారంటున్నారు.అదే గనుక జరిగితే ఈ సీటును ఆశిస్తున్న వల్లభనేని శౌరిని అవనిగడ్డ నుంచి పోటీకి నిలపాలని పవన్ ఆలోచన చేస్తున్నారంటున్నారు,ఆ దిశలో పవన్ కల్యాణ్ వల్లభనేని శౌరిని పిలిపించి మాట్లాడినట్లు చెబుతున్నారు.వల్లభనేని పవన్ అభిప్రాయాన్ని మౌనంగా వెనక్కి వెళ్ళిపోయినట్లు సమాచారం.విజయవాడ పశ్చిమను ఆశించిన పవన్ నమ్మినబంటు పోతిన మహేష్‌కు ఆ సీటు దక్కలేదు, పొత్తులో భాగంగా బిజెపి అభ్యర్ధిగా యలమంచిలి సత్యనారాయణ(సుజ న చౌదరి) పోటీ చేస్తున్నారు.ఆయన ఇటీవలే పవన్‌తో మాట్లాడి వెళ్ళారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేసారు.పార్టీ మార్గదర్శకాలను దాటి ఎవ్వరైనా పొత్తులపై మాట్లాడినా అభ్యర్ధి ఎంపికలను ప్రశ్నించినా తీవ్రసాయిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పార్టీలో ఎందరు అభ్యర్ధిత్వం ఆశపడినవారు భంగపడ్డారని,వారు మౌనంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ దశదిశాను నిర్దేశించే వారు పార్టీకి ఎందుకన్నట్లు ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.పవన్ ఎన్నికల ప్రచారం ప్రారంభంలో ఇప్పటికి లభించిన సమాచారాన్ని అనుసరించి పార్టీ రాజకీయాల వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్ పాల్గొంటారు.అనంతర క్రమంలో నాదెండ్ల తాను పోటీ చేస్తున్న తెనాలి సిగ్మెంట్‌ను కేంద్రీకరిస్తారు.

# 9 అసెంబ్లీ, 4 లోక్‌సభ సీట్లకు టిడిపి అభ్యర్థులు వీరే

### భీమిలి: గంటా, చీపురుపల్లి: కళా వెంకట్రావు, కదిరి: కందికుంట ప్రసాద్

### ఒంగోలు ఎంపి: మాగుంట, కడప ఎంపి: భూపేష్‌రెడ్డి



కళా వెంకట్రావు, గంటా శ్రీనివాస్, మాగుంట, భూపేష్‌రెడ్డి

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఇప్పటికే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి 'కూటమి' తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలబెట్టాయి. అదేవిధంగా అధికార వైపిసి కూడ తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమ. ఇదిలాఉండగా, 'కూటమి'లోని టిడిపికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలులోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు గానూ అభ్యర్థుల జాబితాను శుక్రవారం పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈమేరకు 9 అసెంబ్లీ,4 పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను వెల్లడించింది. చివరి వరకు సందిగ్ధంగా మారిన చీపురుపల్లి, భీమిలి సహా మిగిలిన స్థానాలకు అభ్యర్థులను టిడిపి ఖరారు చేసింది. ఆసక్తిగా మారిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేరును చీపురుపల్లికి పరిశీలించినప్పటికీ చివరకు భీమిలి టిక్కెట్ కేటాయించారు. అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా మారిన కదిరి అసెంబ్లీ స్థానానికి తొలుత కందికుంట యశోద పేరు ప్రకటించినప్పటికీ చివరకు ఆస్థానం నుంచి ఆమె భర్త, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌ను బరిలోకి దించారు. ఇక టిడిపి సీనియర్ మంత్రి కళా వెంకట్రావును చీపురుపల్లి అభ్యర్థిగా, కలిశెట్టి అప్పలనాయుడును విజయనగరం లోక్‌సభ అభ్యర్థిగా టిడిపి ప్రకటించింది. **అధిష్ఠానం శుక్రవారం విడుదల చేసిన అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల జాబితా ఇలా ఉంది అసెంబ్లీ స్థానాలు:** చీపురుపల్లి-కళా వెంకట్రావు, భీమిలి-గంటా శ్రీనివాసరావు, పాడేరు-

>>2

# టిడిపి టిక్కెట్ల ప్రకటనతో భగ్గుమన్న 'అనంత'

### జిల్లా పార్టీ కార్యాలయం ధ్వంసం

### పార్టీ కేడర్ మొత్తం రాజీనామా



శుక్రవారం టిడిపి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా ప్రకటనతో అనంతపురం ఒక్కసారి భగ్గు మన్నది. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించనందుకు నిరసనగా శుక్రవారం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ కార్యాలయం ధ్వంసం చేసి కాల్చివేశారు. అనంతపురం అర్బన్ టికెట్ దగ్గుపాటి ప్రసాద్‌కు కేటాయిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రకటించగానే పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అనం తపురంజిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు నివాసానికి చేరుకుని అక్కడ నిరసనలు తెలియ జేశారు. అక్కడ స్కూటర్ ధ్వంసం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ

>>2



శుక్రవారం జనసేన కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

# జగన్ పాలనలో అవినీతిపై 8లక్షలు పైగా ఫిర్యాదులు

### అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4.39లక్షల ఫిర్యాదులు

### తమ పాలనలో అవినీతి లేదని సిఎం అనడం హాస్యాస్పదం

### మీడియాతో జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు, అద్భుతమైన పాలన అందించాం సంక్షేమ పథకాలు అములు చేస్తున్నా.. ఇందుకోసం బటన్‌నొక్కానని సిఎం జగన్‌రెడ్డి చెప్పటం అవాస్తవమని,సత్య దూరమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.. తన పాలనలో అవినీతి లేదని సిఎం సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకోవటం హాస్యాస్పదమని నాదెండ్ల ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి పాలనలో సామాన్యుడు ఎలా నలిగిపోయాడో.. అవినీతి ఎంతలా తాండవం చేసిందో చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడని అన్నారు. ఈసిఎం 14400 అనే నెంబర్‌కు ఫోన్‌చేసి అవినీతిపై ఫిర్యాదు చేయండి అని చెప్పారని,, ఆ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులూ గత నాలుగేళ్లలో 8,03,612ఉన్నాయని, ఇందులో మంత్రులు, వారి పేషీలపై 2,16,803ఫిర్యాదలు వచ్చిన మాట వాస్తవం అని అన్నారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4,39,679 ఫిర్యాదులు వెళ్లాయని అన్నారు. వీటిపై సిఎం ఏమి సమాధానం చెబుతారని నాదెండ్ల ప్రశ్నించారు. ఆయన, ఆయన కేబినేట్ మంత్రులు, శాసనసభ్యుల అవినీతిపై కథనాలు వచ్చిన మాట వాస్తవంకాదా? అని ప్రశ్నించారు. వైసిపి పాలనలో అవినీతికి తావు లేదని,ఇప్పటివరకు ఇలాంటి పాలన రాష్ట్రంలో ఎవరూ చేయలేదని, వైసిపి నేతలు,

>>2

# నేడు అనంతలో జగన్ బస్సు యాత్ర

**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికల కురుక్షేత్రంలో భాగంగా వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం అనంతపురం జిల్లాలో చేపట్టనున్నారు. బస్సు యాత్ర విజయవంతానికి ఆయా నియోకవర్గాల వైసీపీ నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. గుంతకల్లు, శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల మీదుగా బస్సు యాత్ర కొనసాగనుంది. శనివారం రోజు ఎక్కడా జిల్లాలో సభలు పెట్టడం లేదని రోడ్ షోలు మాత్రమే కొనసాగుతాయని సమాచారం. ఈస్టర్‌పండుగను పురస్కరించుకుని ఆదివారం బస్సు యాత్రకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్రేక్ ఇవ్వనున్నారని, సోమవారం యదావిధిగా శ్రీ సత్యసాయి జిల్లాలో కొనసాగుతుందని వైసీపీ వర్గాల ద్వారా అందిన సమాచారం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం కర్నూలు జిల్లాలో పర్యటన ముగించుకుని అనంతపురం జిల్లా సరిహద్దులో గుత్తి ప్రాంతానికి 4గంటల సమయంలో చేరుకుంటారు. గుత్తి, పామిడి, కల్లూరు, తపోవనం, మండల కేంద్రమైన రాప్తాడుల్లో రోడ్‌షోలు నిర్వహిస్తూ ఎస్కె యూనివర్సిటీ సమీపంలోని క్రిష్ణమరెడ్డిపల్లెకు శనివారం రాత్రి చేరుకుంటారని సమాచారం. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని బస్సు సయాత్రకు బ్రేక్‌వేసి సోమవారం క్రిష్ణమరెడ్డిపల్లి నుంచి బత్తలపల్లి, ముదిగుబ్బ, కదిరి

>>2



శుక్రవారం బనగానపల్లెలో జరిగిన 'ప్రజాగళం' కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహిని

# టిడిపిది విజన్..వైఎస్సార్సీది పాయిజన్

>> ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మన రాష్ట్రంలో సంపదన సృష్టించి ఆ సంపదను పేదలకు పంచడమే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందన్నారు. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది టిడిపినేనన్నారు. నదులు అనుసంధానం చేయాలని బాధ్యత టిడిపి తీసుకుందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువరావాలన్నదే తన సంకల్పమన్నారు. మన రాష్ట్రానికి పెట్టుబడులు పెద్దఎత్తున రావాలని ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. మూడు రాజధానులు చేశామని సైకో జగన్ చెప్పుకుంటున్నరన్నారు. కర్నూలు న్యాయరాజధాని అయిందని అని సూటిగా ప్రశ్నించారు. అదే విధంగా కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలకు కియా పరిశ్రమను తీసుకువచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగాకాశాలు కల్పించింది టిడిపినేనన్నారు. ఈ వైకాపా నాయకులు మాత్రం మూడు రాజధానులని చెప్పుకుంటూ మన రా ష్ట్రానికి రాజధానే లేకుండా చేశారని ఆయన ధ్వజమెత్తారు. ప్రపంచంలోనే తెలుగు జాతివారికి గుర్తింపు తీసుకురావాలన్నదే నా కోరిక అని తెలియజేశారు. సైకో జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజల నష్టపోయారని, జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసమే ప్రజాగళం పేరుతో మీ ముందుకు వచా ్చనన్నారు. కావునా ప్రజలు వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మన రా ష్ట్రంలో అనేక చోట్ల తాగు నీరు, సాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ ్బందులు పడుతుంటే ఈ అసమర్ధ వైకాపా ప్రభుత్వం మాత్రం నీరు ఇవ్వడంలో తీవ్రంగా విఫలమైందని ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ఆయన అన్నారు. జగన్ మొన్నటి వరకు పరదాలచాటున తిరిగి నేడు మేమంతా సిద్ధమంటూ బస్సు యా త్ర చేపడుతున్నారని ఏనాడైనా ప్రజల్లో తిరిగి వారి సమస్యలు ఈ సైకో జగన్ అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని చిన్నాన్నను చంపి చెల్లిని జైలుకు పంపాలని ఆలోచిస్తున్నారని దోషులను మాత్రం పక్కనే పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా చిన్నాన్నను హత్య చేసిన వారికే సీటు ఇవ్వడం చాలా దారుణమన్నారు. గత 2019 ఎన్నికల్లో సానుభూతి కోసం కోడి కత్తి డ్రామా ఆడారని ఇప్పుడు కంటైనర్లల్లో అవినీతి డబ్బులు పంచేందుకు తాడేపల్లె ప్యాలెస్ నుంచి పోతున్నాయని ఆయన ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఆడబిడ్డకు ఆడబిడ్డ నిధి ద్వారా ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ.1500లు, అలాగే అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు అందించి ఆదుకుంటామన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన 60 రోజుల్లో మెగా డీఎస్సీని విడుదల చేస్తామని అలాగే నిరుద్యోగ యువత కోసం నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడమే కాకుండా స్కిల్డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా వారికి ఉపాధి చూపిస్తామన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తామన్నారు.అలాగే మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలియజేశారు. అలాగే వృద్ధాప్య పింఛన్ను నెలకు రూ.4వేలు ప్రతి నెల ఒటవ తేదిన మీ ఇంటి వద్దకు అందేలా చూస్తామన్నారు. అదే విధంగా బిసిలకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం జరగుతుందన్నారు. 50 సంవత్సరాలు దాటిని బిసిలకు పింఛన్ మంజూరు చేస్తామని ఆయన తెలియజేశారు. ఇప్పుడున్న వాలంటీర్లను ఎవరిని తొలగించమని కాని ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలని వారికి ఇప్పుడు ఇస్తున్న రూ.5వేలు కాకుండా జీతాలు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 8లక్షలు పైగా ఫిర్యాదులు

>> నలహాదారులు పదేపదే చెబుతున్నారని, ప్రతిపక్ష పార్టీగా జనసేన కొన్ని ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిని ఆధారాలతోసహ బయటపెట్టామన్నారు. విద్యాశాఖలో జరిగిన అవినీతి, పౌర సప్లయిలో అవినీతి, ఆర్థిక శాఖలో దారిమళ్లిన రూ.91 వేల కోట్ల గురించి, జగనన్న కాలనీల పేరుతో కొన్ని స్థలాల్లో జరిగిన అవినీతి గురించి గణాంకాలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు. ప్రభుత్వం ఆ పని తీరు మార్చుకుంటుంది.. సిఎం ఆలోచన విధానంలో మార్పు వస్తుంది..అంతిమంగా ప్రజలకు మేలు జరుగుతుందని మా ప్రయత్నం మేం చేస్తే.. ప్రభుత్వం మాత్రం పనితీరు మార్చుకోకుండా మాపై దాడులు, వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమైందని నాదెండ్ల అన్నారు.

**లక్షల్లో ఫిర్యాదులు వస్తే ఏంచర్యలు తీసుకున్నారు?**

ప్రభుత్వ శాఖల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం..ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచాల పేరుతో ప్రజలను ఇబ్బందిపెడితే 14400 ఫోన్ నెంబర్కు ఫిర్యాదు చేయండి.. తక్షణమే దానిపై చర్యలు తీసుకుంటామని సిఎం హోదాలో జగన్ స్వయంగా చెప్పారని, ఈ నాలుగేళ్లలో14400 ఫోన్ నెంబర్కు 8,03,612 ఫిర్యాదులు వచ్చాయన్నారు. తమ ప్రభుత్వం రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్న ఈ సిఎం ఇన్ని లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తితే తీసుకున్న చర్యలు శూన్యం అని అన్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ఏడాది మీడియాతో ఈ ఏడాది ఇన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఇంతమందిని సస్పెండ్ చేశాం.. ఫలానా చర్యలు తీసుకున్నాం.. అని వెల్లడిస్తారని..అయితే ఈ ఐదేళ్లలో ఎసిబి అధికారులు ప్రెస్మీట్ పెట్టిన పాపాన పోలేదన్నారు. తహశీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చిన్నచిన్న అధికారు అవినీతిపై చర్యలు తీసుకునే ఎసిబి అధికారులు, మంత్రులు, శాసనసభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకుచర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎవరి ఒత్తిడి మేకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలని అన్నారు. అధికారుల రివ్యూ మీటింగ్లో ఎసిబి డిజి ఎవరు? అని సిఎం అడిగారంటే.. పరిపాలనపై ఆయనకు ఎంత శ్రద్ధ ఉందో అర్థంచేసుకోవచ్చని నాదెండ్ల వ్యాఖ్యానించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి తాండవం చేస్తోందని, వందల కోట్ల రూపాయలుచేతులు మారుతున్నాయని అన్నారు. టీచర్ల బదిలీల్లో వందల కోట్లు అవినీతి జరిగిందన్నారు. ఒక మంత్రి అయితే ఓ సీనియర్ ఐఎఎస్ అధికారికి రూ.100 కోట్ల ఆఫర్ ఇచ్చారని, తాను చెప్పింది చేయాలని ఒత్తిడి తెచ్చారన్నారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన సొంతూరుకు బదిలీ చేయాలని అడిగితే మంత్రి రూ.10 లక్షలు లంచం అడిగారని విమర్శించారు. ఇంకో ఇంజనీర్ రూ.15లక్షలు ఇవ్వటంతో ఆయన్ని బదిలీ చేసి, రూ.10లక్షలు ఇచ్చిన అధికారికి మొండిచేయి చూపించారన్నారు. పోలీసు శాఖకు బాస్గా ఉన్న డిజిపి ఎసిబిడిజిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఇన్ని లక్షల ఫిర్యాదులు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవటం లేదో ఎవరి ఒత్తిడి మేరకు ఫిర్యాదులు బయటకు రాకుండా తొక్కిపెట్టారో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అలహాబాద్ ఒక నివేదిక ఇస్తే దాన్ని కూడా తొక్కిపెట్టారని, వారి సూచనల అమలు చేయటం సాధ్యం కాదని బుట్టలో పడేశారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్కుమార్, ప్రధానకార్య దర్శులు బోలిశెట్టి శ్రీనివాస్ యాదవ్, చిలకం మధుసూదన్రెడ్డి, పార్టీ నాయ కులు గాదె వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి మనుక్రాంత్రెడ్డి, చిల్లపల్లి శ్రీనివాస్, అక్కల రామ్మోహన్రావు, డాక్టర్ పాకనాటి గౌతమ్రాజ్, వేగుళ్ల లీలాకృష్ణ, మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అనంతలో జగన్ బస్సు యాత్ర

>> లలో రోడ్షోలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్రెడ్డి బత్తలపల్లిలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని, కదిరిలో ముస్లిం మైనార్టీలు ఏర్పాటు చేసే ఇఫ్తారు విందులో పాల్గొంటారని సమాచారం. ఇందులో భాగంగా సీఎం జగన్మోహన్రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేయడానికి గుంతకల్లు వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం అర్బన్ వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్రెడ్డిలు వారివారి నియోజకవర్గాల్లో బస్సు యాత్రలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.

## బీహార్లో కుదిరిన సీట్ల ఒప్పందం.. ఆర్జేడీకి 26,కాంగ్రెస్కు 9

**పాట్నా,మార్చి 29:**బీహార్లో ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్ మధ్య లోక్సభ ఎన్నికల పోటీకి సంబంధించి సీట్ల పంపిణీ ఒప్పందం కుదిరింది.మొత్తం 40 సీట్లకుగాను పూర్నియా, సాహిబ్ సహా 26 స్థానాల్లో పోటీ చేస్తామని ఆర్జేడీ ప్రకటించింది. కిషన్ గంజ్,పాట్నా సాహిబ్ సహా తొమ్మిది స్థానాలు కాంగ్రెస్కు కేటాయించింది.వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ చేయనున్నారు. అయితే ఆర్జేడీ ఏకపక్షంగా సీట్లు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కతిహార్, పూర్నియా సీట్లు తమకు కాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తున్నది.కాగా,పర్నాలో కాంగ్రెస్ నాయకుడు ముకుల్ వాస్నిక్ నివాసంలో జరిగిన 'ఇండియా' బ్లాక్ మీటింగ్కు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ హాజరయ్యారు.



శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన 'సిద్ధం' సభకు పోటెత్తిన జనం

# మంచి చేసిన ప్రభుత్వానికి రాఖీ కట్టండి

>> పట్టించుకోలేదు..పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదువకోవాలి..విద్యారంగాన్ని విస్మరించిన టిడిపికి ఓటు వేస్తారా..? ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నాం..మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు..కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నాం అని సిఎం జగన్ పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తా ్నాడు..చేశాడా..? ఇంటికో ఉద్యోగం అన్నాడు..ఇచ్చాడా..? ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు..ఇచ్చాడా..? అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇస్తానన్నాడు..ఇచ్చాడా..?ఇంత మోసం చేసిన బాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ వస్తున్నాడు. ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సిఎం జగన్ పిలుపునిచ్చారు. 175 అసెంబ్లీ స్థానాలు,25 పార్లమెంటు స్థానాలు గెలవడమే టార్గెట్ అన్నారు. సింగనమలలో టిప్పర్ డ్రైవర్కి వైసిపి టికెట్ ఇచ్చాడని చంద్రబాబు తూలనాడాడని..వీరాంజనేయులు టిప్పడర్ డ్రైవరే అయినా చదువు మాత్రం చంద్రబాబు కంటే ఎక్కువని సిఎం వెల్లడించారు. వైసిపి పేదలకు టికెట్ ఇస్తే తప్పేంటని చంద్రబాబును ఉద్దేశించి ప్రశి ్నంచారు. మడకశిర నియోజకవర్గంలో వైసిపి టికెట్ ఉపాధి కూలీ లంకప్పకు ఇచ్చామన్నారు. 100 స్థానాలు ఎసీ ్స,ఎస్టీ,బీసి,మైనార్టీలకు టికెట్లు ఇచ్చామన్న సిఎంజగన్ పెత్తందార్లకు, పేదవారికి ఉన్న తేడా గమనించాలన్నారు. మళ్లీ ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రిగా తిరిగి వస్తానని నన్ను, కర్నూలు ఎంపి అభ్యర్థిబివై రామయ్యను, ఎమ్మిగనూరు అభ్యర్థి బుట్టా రేణుకను ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామి రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఆయా నియోజక వర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొతన్నారు.



సొమ్మసిల్లి పడిపోయిన టిడిపి మహిళా నాయకురాలు

# టిడిపి టిక్కెట్ల ప్రకటనతో భగ్గుమన్న 'అనంత'

>> శ్రీనివాసులు కారణమంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు శాపనార్థాలు పెట్టారు. అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఉన్న పార్టీ జెండాలను, సూపర్ సిక్స్ క్యాలెండర్లను కాల్చివేశారు. వందలాది మంది పార్టీ కార్యకర్తలు నాయకులు అనంతపురం అర్బన్ ఇన్చార్జ్ వైకుంఠం ప్రభాకర్చౌదరి నివాసానికి చేరుకుని పెద్దఎత్తున చంద్రబాబు డౌన్డౌన్,లోకేష్ డౌన్డౌన్ అంటూ నిరసనలు తెలిపారు. నగర పార్టీ అధ్యక్షులతో సహ పార్టీ క్యాడర్మొత్తం రాజీనామాలు చేసి పార్టీ అధ్యక్షునికి పంపారు.

**రాజీనామా చేసిన 395 మంది :** అనంతపురం అర్బన్ టికెట్టు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్చౌదరికి కేటాయించినందున నిరసనగా,పార్టీ క్యాడర్ మొత్తం రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకుపంపారు. రాజీనామా చేసిన వారిలో నగర పార్టీ అధ్యక్షులు మారుతి కుమార్గౌడ్తోపాటు ప్రభాకర్చౌదరికి 12మంది క్లస్టర్ఇన్చార్జులు, 277 బూత్ ఇన్చార్జులు, 50 మంది డివిజన్ అధ్యక్షులు, 56మంది యూనిట్ ఇన్చార్జ్ లు రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడికి పంపారు.

**సొమ్మసిల్లిన పార్టీ కార్యకర్తలు :** అనంతపురం అర్బన్ పార్టీ టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించకపోవడంతో పార్టీ కార్యకర్తలు పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. ఇందులో ఇద్దరు కార్యకర్తలు పాయిజన్ తాగగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్చౌదరి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తన కార్యచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:29/03/24

| DAY - SINGAM SERIES Dr No:232 | DAY - KUIL SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 945781 | 1st Prize Rs.100000/- 432753 |
| 2nd Prize Rs.7000/- 88440 | 2nd Prize Rs.7000/- 14558 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25942 41878 42046 57759 59259 | 01367 11664 14803 23255 39985 |
| 67441 68605 69006 81121 94221 | 45511 49079 57285 91711 98547 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1004 4153 5029 7144 7898 7971 8128 | 0501 1710 2808 2977 4976 5844 5959 |
| 8842 9371 9635 | 6252 7242 8931 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0801 1664 2851 3338 5945 8581 8877 | 0241 3601 4161 5220 6240 6754 6794 |
| 9015 9160 9366 | 6796 9363 9370 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1361 2899 4232 5921 7406 9044 | 0083 1120 2482 4374 5908 7364 8552 |
| 0294 1373 2978 4374 5931 7568 9143 | 0161 1238 2840 4438 5960 7392 8807 |
| 0373 1379 3160 4445 5978 7640 9269 | 0262 1530 2874 4568 6000 7511 8904 |
| 0379 1382 3188 4703 6191 7755 9353 | 0273 1541 2884 4655 6159 7609 8908 |
| 0436 1399 3192 4971 6204 7762 9422 | 0366 1574 3252 4682 6162 7629 8973 |
| 0517 1408 3395 5031 6318 7881 9432 | 0676 1594 3373 4687 6184 7701 8996 |
| 0600 2179 3410 5271 6443 8280 9479 | 0745 1939 3375 4861 6296 7757 9252 |
| 0714 2292 3580 5315 6644 8326 9552 | 0822 1964 3475 4881 6448 7878 9524 |
| 0792 2347 3647 5344 6902 8389 9724 | 0850 1996 3586 4937 6535 7947 9596 |
| 0866 2440 3764 5369 7000 8437 9883 | 0941 2048 3614 5125 6613 8009 9968 |
| 0904 2477 3897 5409 7037 8470 | 0959 2064 3757 5149 6863 8134 |
| 0944 2645 3974 5647 7048 8493 | 0972 2222 4059 5255 7145 8224 |
| 0962 2710 4054 5657 7057 8631 | 1009 2359 4075 5433 7166 8263 |
| 1193 2764 4139 5661 7080 8925 | 1023 2387 4128 5519 7222 8354 |
| 1206 2787 4171 5852 7132 8953 | 1025 2431 4307 5650 7353 8364 |

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:29/03/24

| DAY - ROSA SERIES Dr No:232 | DAY - DEAR SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 996284 | 1st Prize Rs.100000/- 257355 |
| 2nd Prize Rs.7000/- 27103 | 2nd Prize Rs.7000/- 41179 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18794 20838 21218 34998 36922 | 13206 33491 41953 48390 74637 |
| 50324 55805 60179 86805 88321 | 88039 88608 89769 90571 91034 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0468 1323 1346 7937 8679 8876 9482 | 0892 0983 2056 2362 2385 5197 5207 |
| 9559 9840 9908 | 6635 7398 7748 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0611 0677 0764 4256 5092 5378 5668 | 1775 2401 2567 2835 5825 6142 6332 |
| 6733 8234 8989 | 9065 9190 9301 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1559 2804 4002 5430 6731 8883 | 0090 2350 3946 5284 6688 7845 9316 |
| 0186 1683 2813 4065 5436 7141 8906 | 0193 2358 4083 5613 6729 7883 9385 |
| 0206 1771 2954 4125 5474 7295 8920 | 0201 2384 4084 5639 6761 7940 9397 |
| 0270 1803 2988 4375 5491 7569 9005 | 0226 2397 4131 5660 6786 8002 9433 |
| 0344 1837 3043 4561 5623 7735 9450 | 0342 2416 4162 5667 6841 8012 9444 |
| 0459 1868 3080 4570 5708 7740 9477 | 0450 2654 4179 5685 6875 8262 9504 |
| 0546 2066 3158 5003 5835 8198 9515 | 0538 2687 4309 5739 6884 8370 9683 |
| 0749 2162 3384 5017 6190 8266 9648 | 0952 2691 4461 5863 6958 8483 9717 |
| 0773 2168 3509 5056 6298 8384 9822 | 1013 2906 4475 6104 6993 8777 9750 |
| 0849 2309 3513 5182 6461 8577 9860 | 1450 2988 4638 6124 7031 8812 9820 |
| 1009 2315 3527 5195 6506 8580 | 1549 3288 4720 6314 7162 9007 |
| 1288 2357 3547 5221 6523 8723 | 1575 3428 4778 6356 7227 9061 |
| 1292 2382 3576 5241 6529 8728 | 1903 3446 4834 6492 7314 9192 |
| 1473 2607 3934 5254 6604 8778 | 1975 3450 4939 6596 7401 9250 |
| 1508 2657 3984 5409 6727 8803 | 2156 3915 5112 6687 7806 9287 |

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:29/03/24

| DAY - THANGAM SERIES Dr No:232 | DAY - VAIRAM SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.100000/- 162922 | 1st Prize Rs.50000/- 725653 |
| 2nd Prize Rs.7000/- 88852 | 2nd Prize Rs.7000/- 93318 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03933 28001 28492 35866 44207 | 20194 23943 46637 53729 60262 |
| 62516 76648 80343 95335 99032 | 69196 75508 83460 90511 92574 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0879 1194 2896 3590 3945 4396 6781 | 0165 2549 2661 3421 6244 6960 7291 |
| 7608 7840 8146 | 7526 7974 8701 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1652 2224 2567 2931 3054 3392 5732 | 0231 0492 1089 1714 5746 5965 6555 |
| 6090 8705 9110 | 8278 9182 9981 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0181 2866 4136 5304 6268 7677 9007 | 0008 1320 2981 5326 7005 7785 9135 |
| 0224 3015 4143 5432 6394 7682 9134 | 0330 1486 3313 5528 7133 7894 9167 |
| 0325 3032 4231 5474 6495 7692 9220 | 0395 1541 3471 5624 7134 7956 9292 |
| 0894 3096 4239 5490 6509 7845 9239 | 0467 1596 3497 5626 7164 8066 9295 |
| 0928 3144 4246 5553 6675 7925 9312 | 0681 1597 3810 5901 7274 8139 9298 |
| 0932 3307 4281 5567 6777 8193 9407 | 0712 1684 3913 6064 7299 8360 9381 |
| 1269 3322 4554 5662 6873 8276 9533 | 0734 1687 4011 6159 7406 8372 9494 |
| 1370 3446 4600 5704 7027 8562 9535 | 0956 2211 4328 6160 7454 8448 9550 |
| 1571 3534 4676 5710 7057 8730 9580 | 0988 2253 4528 6179 7471 8511 9718 |
| 1967 3570 4679 5806 7215 8841 9731 | 1114 2424 4669 6362 7500 8609 9858 |
| 2000 3589 4703 5941 7237 8863 | 1157 2718 4688 6618 7510 8687 |
| 2057 3743 4747 5977 7556 8897 | 1238 2882 4710 6771 7521 8688 |
| 2103 3852 4836 5983 7600 8920 | 1276 2911 5012 6804 7561 8689 |
| 2180 3998 4897 6048 7619 8939 | 1283 2959 5045 6836 7594 8878 |
| 2186 4102 5080 6248 7643 9001 | 1289 2968 5297 6987 7634 8942 |

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:29/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:232 | DAY - MANI SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 327288 | 1st Prize Rs.50000/- 514283 |
| 2nd Prize Rs.7000/- 88200 | 2nd Prize Rs.7000/- 65452 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05190 07712 08958 11324 17449 | 03306 05777 17509 32204 42143 |
| 21077 24362 58756 63693 86642 | 47564 55592 66589 78129 94622 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2294 3061 4091 4586 5030 5452 6038 | 2217 2283 2359 3074 3375 3792 4845 |
| 6285 6677 9871 | 5948 8293 9665 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1097 2254 2860 3712 4497 5700 5719 | 1496 2151 2158 5727 5790 6067 6413 |
| 6522 6829 9319 | 8282 8393 8987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0233 1529 3276 4464 5873 6943 8463 | 0013 1095 2730 4078 5181 6228 8268 |
| 0433 1531 3432 4492 6008 6947 8526 | 0231 1160 2745 4152 5265 6428 8320 |
| 0477 1545 3467 4651 6030 7031 8603 | 0266 1212 2883 4248 5367 6460 8327 |
| 0585 1551 3510 4694 6067 7055 8606 | 0461 1351 2888 4573 5507 6548 8618 |
| 0629 1552 3687 4784 6126 7113 9389 | 0466 1371 2953 4666 5535 6617 8726 |
| 0684 2081 3721 4866 6263 7178 9455 | 0467 1480 2958 4905 5543 6721 9401 |
| 0801 2096 3757 4945 6296 7248 9528 | 0514 1530 3008 4932 5558 6743 9638 |
| 0823 2178 3841 5055 6313 7304 9579 | 0588 1620 3133 4987 5570 6813 9804 |
| 0935 2207 3890 5211 6396 7561 9813 | 0631 1907 3157 4992 5739 7004 9872 |
| 1250 2213 3985 5402 6477 7882 9855 | 0698 1964 3162 4997 5757 7317 9959 |
| 1289 2591 4075 5403 6491 7893 | 0846 1979 3262 5005 5783 7349 |
| 1345 2700 4077 5485 6652 7948 | 0860 1988 3296 5010 5826 7477 |
| 1388 2761 4104 5587 6692 8222 | 0915 2066 3480 5029 5935 7871 |
| 1418 2762 4158 5591 6751 8340 | 1031 2239 3839 5040 5946 7965 |
| 1436 2797 4366 5727 6918 8393 | 1091 2465 3914 5067 6185 8264 |

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:29/03/24

| DAY - KUMARAN SERIES Dr No:232 | DAY - VISHNU SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.50000/- 765601 | 1st Prize Rs.50000/- 138190 |
| 2nd Prize Rs.7000/- 53435 | 2nd Prize Rs.7000/- 65806 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03042 13584 18040 23761 25025 | 13611 32694 45569 56677 56937 |
| 28733 32754 71295 77889 96126 | 64198 71864 92235 92404 93048 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1067 1623 1767 2521 3733 4687 6078 | 1644 2216 2227 3220 4234 6030 7033 |
| 7945 9573 9863 | 8068 8089 9263 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0115 4523 4714 5825 6172 6857 7391 | 0500 3570 4594 5062 5416 5967 7461 |
| 7793 7854 8496 | 7552 7846 9609 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1666 3564 4700 5768 7589 8693 | 0175 2170 3451 4581 6020 7739 8802 |
| 0226 1933 3588 4724 5883 7662 8833 | 0193 2186 3687 4592 6114 7787 8961 |
| 0247 2013 3681 4752 6046 7804 8967 | 0447 2274 3701 5007 6134 7789 9133 |
| 0282 2036 3798 4769 6124 7819 8992 | 0461 2297 3731 5047 6138 7794 9134 |
| 0476 2229 3942 4856 6772 7864 9164 | 0662 2541 3868 5189 6314 7800 9136 |
| 0613 2355 3983 4908 6806 7877 9231 | 0720 2604 3995 5191 6336 7852 9198 |
| 0751 2371 4276 4928 6881 7990 9252 | 0921 2778 4132 5383 6516 8013 9373 |
| 0755 2499 4385 5216 7153 8017 9341 | 1286 2959 4177 5528 6588 8101 9772 |
| 0783 2539 4394 5385 7174 8068 9842 | 1315 2994 4279 5555 6890 8212 9797 |
| 0876 2805 4490 5398 7200 8170 9955 | 1380 3008 4344 5638 7096 8288 9948 |
| 1148 3020 4519 5434 7268 8235 | 1382 3127 4355 5706 7232 8402 |
| 1150 3129 4539 5635 7384 8267 | 1405 3174 4415 5737 7281 8440 |
| 1298 3371 4563 5680 7493 8517 | 1735 3260 4430 5849 7334 8523 |
| 1336 3421 4587 5693 7568 8529 | 1817 3417 4539 5861 7352 8603 |
| 1654 3436 4628 5746 7571 8545 | 1973 3447 4566 5994 7434 8678 |

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:29/03/24

| SWARNALAXMI SERIES Dr No:232 | DAY - LION SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859287 | 1st Prize Rs.50000/- 647864 |
| 2nd Prize Rs.7000/- 59813 | 2nd Prize Rs.7000/- 82898 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15474 15826 26758 37940 48715 | 14101 14892 25645 36695 47563 |
| 61290 72217 83426 83925 94417 | 58689 69188 71827 82438 93171 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0395 0433 3134 6021 6127 6212 8326 | 0543 0894 1163 1333 3471 4151 4993 |
| 8957 9827 9993 | 6743 8117 9763 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0452 2437 3224 3313 3633 4694 5613 | 0604 0897 1403 1800 2863 5137 7379 |
| 7185 7804 8849 | 7844 8074 9904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0247 1853 3685 4981 6024 7996 9074 | 0056 1334 3113 4932 6491 8027 9060 |
| 0260 1929 3777 5087 6048 8021 9301 | 0113 1469 3167 4947 6511 8042 9069 |
| 0490 2002 3853 5098 6078 8169 9323 | 0387 1538 3226 4969 6717 8083 9200 |
| 0620 2203 3888 5247 6461 8183 9468 | 0396 1740 3271 5096 6731 8090 9314 |
| 0717 2243 3905 5330 6571 8204 9475 | 0469 1810 3600 5119 6826 8309 9414 |
| 0928 2447 3932 5361 6607 8240 9710 | 0537 1817 3758 5354 7085 8356 9560 |
| 0935 2685 3959 5373 6884 8261 9762 | 0550 1946 3957 5405 7095 8427 9716 |
| 0952 2937 4036 5393 7020 8402 9771 | 0667 2101 4024 5415 7097 8536 9730 |
| 1094 2957 4122 5418 7047 8416 9803 | 0896 2165 4039 5674 7314 8686 9766 |
| 1121 3104 4243 5506 7080 8635 9969 | 0904 2348 4256 5683 7400 8731 9942 |
| 1230 3222 4426 5679 7157 8655 | 0953 2552 4330 5763 7405 8765 |
| 1512 3244 4552 5750 7507 8711 | 1011 2563 4359 6054 7483 8796 |
| 1646 3479 4566 5906 7666 8876 | 1149 2606 4596 6294 7634 8807 |
| 1714 3537 4751 5987 7753 8915 | 1295 2707 4601 6329 7672 8868 |
| 1816 3552 4891 5991 7953 8938 | 1309 3049 4775 6357 7779 8919 |

# నేడు,రేపు కూడా పనిచేయనున్న బ్యాంకులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదివారం ముగియున్న వేళ దేశంలోని అన్ని బ్యాంకులకు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బిఐ) కీలకాదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ లావాదేవీలు ఇతరత్రా చెల్లింపులు,ట్యాక్స్ ప్లేయర్లుకు ఎలాంటి ఆటంకం లేకుండా శని,ఆదివారాల్లో సేవలు అందించాలంటూ 33 బ్యాంకులకు ఆర్బిఐ ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలతో భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్బిఐ) సహ 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు,హెచ్డిఎఫ్సీ,ఐసిఐసిఐ సహ 20 ప్రైవేటు రంగ బ్యాంకులు,విదేశీ బ్యాంకు డిబిఎస్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లు ఆదివారం సెలవు రోజు అయినప్పటికి సాధారణంగానే పనిచేస్తాయి.నెఫ్ట్,ఆర్టీజీఎస్తో పాటు చెక్ క్లియరెన్స్ వంటి సేవలు యధాతథంగా కొనసాగాయి.

# లోక్సభ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్సభ ఎంపీల్లో 44శాతం మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ వెల్లడించింది.5శాతం మంది ఎంపీలు కోటీశ్వరులని, వారి ఒక్కొక్కరి సంపద 100 కోట్లకు పైగా ఉంటుందని తెలిపింది. 514 మంది సిట్టింగ్ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అధ్యయనం వెల్లడైంది. గతంలో ఎంపీలు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ పలు వివరాలతో నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం.. ఎంపీలో 5 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారు. వీరి ఒక్కొక్కరి సంపద రూ. 100 కోట్లకుపై మాటే.క్రిమినల్ కేసులు నమోదైన వారిలో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషానలు రెచ్చగొట్టడం, అపహరణ, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నాయి. మొత్తం 9 మందిపై హత్యకేసులు నమోదు కాగా.. వారిలో ఐదుగురు బీజేపీకి చెందిన వారే. 28 మందిపై హత్యాయత్నం కేసులు నమోదైతే..వారిలో21 మంది బీజేపీకి చెందిన వారే కావడం గమనార్హం. మహాళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు,3 అత్యాచారం కేసులు నమో దయ్యాయి. మరోవైపు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్లలో ఎక్కువమంది కోటీశ్వరులు ఉన్నట్లు ఏడీఆర్ తేల్చింది. అత్యంత ధనిక ఎంపిల్లో కాంగ్రెస్కు చెందిన నకుల్నాథ్ ప్రథమ స్థానంలో ఉండగా, తర్వాతి స్థానంలో డీకే సురేశ్, కనుమూరు రఘురామ కృష్ణరాజు ఉన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర,బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలపై ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ విశ్లేషణలో తేలింది. ఆయా రాష్ట్రాల్లో సగానికి పైగా ఎంపీలప కేసులు ఉన్నాయి.

# టిడిపి అభ్యర్థులు వీరే

>> కె.వెంకటరమేష్నాయుడు, దర్శి-గొడ్డపాటి లక్ష్మి, రాజంపేట-సుగవాసి సుబ్రహ్మణ్యం, ఆలూరు-వీరభద్ర గౌడ్, గుంతకల్లు-గుమ్మనూరు జయరామ్, అనంతపురం అర్బన్-దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కదిరి-కందికుంట వెంకట ప్రసాద్ ఉన్నారు. **పార్లమెంట్ అభ్యర్థులు:** విజయనగరం-కలిశెట్టి అప్పలనాయుడు, ఒంగోలు- మాగుంట శ్రీనివాసులు రెరడ్డి, అనంతపురం-అంబికా లక్ష్మీనారాయణ, కడప-చడిపిరాళ్ల భూపేష్రెడ్డి ఉన్నారు.

# అగ్నిగుండంలా రాష్ట్రం

>> మన్యం జిల్లాలో 2, శ్రీకాకుళం జిల్లా విజయనగరం, అల్లూరి సీతారామరాజు,అనకాపల్లి ,అనంతపురం జిల్లాలోని ఒక్కో మండలంలో వడగాలు విచాయి.విజయవాడలో దగ్గర 42 డిగ్రీలు, గుంటూరులో,నంద్యాల,కర్నూలు,.కడప,అనంతరపురం జిల్లా 40డిగ్రీలకుపైగా గరిష్టంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. విజయవాడ, గన్నవరం. జగ్గయ్యపేట,నందిగామ ,నూజివీడు. గుడివాడ, మచిలీపట్టణం, గుంటూరు, మంగళగిరి.తెనాలి,భీమవరం,ఏలూరు,తాడేపల్లి గూడెం ప్రాంతాల్లో ఎండలు అదరగొట్టాయి.పల్నాడులో ఎండలు అధికంగా ఉండే అవకాశంతో పాటు వడగాలులు ఎక్కువయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాధ్ తెలిపారు.ఇక రాష్ట్రంలో ఆయా ప్రాంతాలను బట్టి ఉదయం 8-9 గంటలు దాటితే ఎండల తీవ్రత పెరిగిపోతుంది.అగ్నిగుండం నుంచి వేడి సెగలాంటి వడగాలులకు వృద్ధులు చిన్నారులు అల్లాడుతున్నారు. ఏ ప్రాంతంలోనే 10దాటితే ప్రజలు బయటకు వచ్చే పరిస్థితులు లేవు.ఈ క్రమంలో ప్రభుత్వం ఏప్రిల్25 నాటికి పాఠశాలలకు వేసవి శెలవులు ప్రకటించనున్నట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది: 30-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
పంచమి రా 9:15 , అనూరాధ రా 10:03
వ,రా 03:51 -5:31,
దు:ఉ 06:12 - 07:49,
శుభసమయం ఉ.10:45-11:25,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ఓర్పు అవసరం.

**వృషభ:** నూతన ఉద్యోగ లాభం పొందుతారు.ప్రముఖులను కలిసి సమాచారం అందుకుంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ధన లాభం పొందుతారు.

**కర్కాటకం:** ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం విషయములో నిర్లక్ష్యం తగదు.

**సింహం:** పనులు నత్తనడకన సాగుతాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కన్య:** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది.

**ధనుస్సు:** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.శ్రమ అధికం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**మకరం :** అనుకోని అతిథి నుంచి శుభవార్తలు అందుకుంటారు. సూటిగా నడుచుకుంటారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో తొందరపాటు వద్దు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్



## తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే పుట్టిన టిడిపి: లోకేష్

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం, అణగారినవర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సమాజమే మా దేవాలయం ప్రజలే మా దేవుళ్లు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్నిశం శ్రమిస్తున్న టిడిపి పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అని అన్నారు.

**క్రీస్తు త్యాగమే గుడ్‌ఫ్రైడే:** దయామయుడైన ఏసుక్రీస్తు త్యాగమ గుడ్‌ఫ్రైడ్ అని లోకేష్ తన సందేశంలో పేర్కొనాననరు. తన జీవితాన్ని ప్రపంచానికి గొప్ప సందేశగా అందించారు జీసస్ అని అన్నారు. ప్రభువు చూపిన ప్రేమ, కరుణ, క్షమ, త్యాగ మార్గాన్ని అనుసరిద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

## సామాజిక విప్లవం టిడిపితోనే సాధ్యం: అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక సంక్షేమ విప్లవం మొదలైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టిడిపి ఆవిర్భవంచి నేటికి 42 ఏళ్లగడిచాయని, తెలుగు ప్రజలకు టిడిపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా నెంబర్1గా ఉండాలనేది తెలుగుదేశం ఆశయం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవ, డబుడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం టిడిపి ఆవిర్భవించిందన్నారు.. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.. అణగారిన వర్గాల్లో చైతన్యం కల్పించి సంక్షేమ రాజ్యానికి అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అవినీతి, అశ్రిత పక్షపాత, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బావుటా ఎగురవేశారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని నినదించి ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. కిలో రూ.2కే బియ్యం, మాండలిక వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పటేలన, పట్వారీ వ్యవస్థ రద్దు, స్థానిక సంస్థల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్లు వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించిందన్నారు.. రాష్ట్ర విభన తర్వాత చంద్రబాబు రాష్ట్రానికి దిశా, నిర్దేశం చేసి, ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నేడు విధ్వంస పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనిలపటం కోసం చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని ఈసందర్భంగా అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# జగన్ మెప్పు పొందే పనిలో ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డి

### - విద్యార్థుల జీవితాలతో చెలగాటం - విద్యాశాఖ నిధులు సొంత ఖర్చులకు వినియోగం

### - టిడిపి నేత 'కంభంపాటి' ధ్వజం



అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అధికారులు సొంత ఖర్చులకు కూడ విద్యామండలి నిధులను వాడుకుంటున్నారని, జగన్‌రెడ్డి మెప్పు పొందేందుకు ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, కంభంపాటి రామ్మోహన్‌రావు మండిపడ్డారు.. దాదాపు రూ.వెయ్యి కోట్ల విద్యా శాఖ నిధులను దారిమళ్లించి విద్యాశాఖను నిర్వీర్యం చేవారని అన్నారు. ముఖ్యగా అధికార దుర్వినియోగం చేస్తూ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.. విద్యార్థి లోకమంతా గౌరవించే గురువులను విద్యాశాఖ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.. అర్ధరాత్రి వేళ టీచర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించండని రోడ్లపైకి టీచర్లు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న కక్షతో వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆరోపించారు.. జగన్ మెప్పు పొందేందుకే ప్రవీణ్‌ప్రకాష్ ఈ రకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మూతపడే బైజూస్ లాంటి సంస్థకు రూ.500 కోట్లు ధారదత్తం చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు.

**జగన్ మెప్పుకోసం నిరంతరం శ్రమిస్తున్న విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి:** విద్యా మండలి వ్యవస్థను వైసిపి కార్యాలయంలా, లోటస్ పాండ్‌లా మార్చేసి, దానికి విధివిధానాలు లేకుండా, పార్టీ కార్యకర్తల్లా విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. వైసిపి బహిరంగ సభలకు విద్యార్థులను పంపాలని విద్యా సంస్థలను బెదిరిస్తున్నారని చెప్పారు.. నిబంధనలకు విరుద్ధంగా టీచర్లు కూడా లేని 292 పాఠశాలలను జూనియర్ కాలేజీల్లా మార్చారన్నారు. వాటిలో దాదాపు 115 కాలేజీల్లో అడ్మిషన్లు కూడ జరగలేదన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఆ పాఠశాలలను కళాశాలలుగా మార్చారో తెలియదన్నారు. విద్యాశాఖ మంత్రి సలహాదారుడి కిరాయి కారు ఖర్చు కూడ విద్యామండలి భరిస్తోందని అన్నారు.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా చేయకుండా ఆ డబ్బులను ఇతర సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని కంభంపాటి మండిపడ్డారు. దాదాపు రూ. వెయ్యి కోట్లు విద్యాశాఖ నిధులను దారిమళ్లించారని అన్నారు. 45 రోజుల్లో ప్రభుత్వం గడువు ముగుస్తుందని, భావిభారత పౌరుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని వదిలిపెట్టేదిలేదని కంభంపాటి అన్నారు.

# పుణ్యరాత్రుల కోసం మసీదుల్లో ముస్లిం జాగరణతో అన్వేషణ

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్దలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్ధనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. ఇది సమాజం కోసం ఏ ఒక్క మసీదులో అయినా ఒక్కరు అయినా దీక్ష పాటిస్తే ఆ ప్రాంతానికంతటికి క్షేమం .జరుగుతుందనే అంశం ఉంది. ఆదివారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్య ప్రపంచంతో ఎలాంటి సం బంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు,రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.శ్రీకాళహస్తిలోని మసీదుల్లో ఆదివారం రాత్రి నుంచి ముస్లిం సొదరులు పవిత్ర దివ్యఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించాలి. ఈ పవిత్ర రాత్రి కి సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ సూరాను ప్రత్యేకంగా పొందుపరచారు."ఇన్నా అన్‌జల్‌నా . . . లైలుతుల ఖదర్" అనే సూరాలో ప్రాధాన్యతను పొందుపరచారు.ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్రమాసం రంజాన్‌లో ఐదుశుభరా త్రులున్నాయని పలు గ్రంధాల్లో పేర్కొన్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. సామాజిక సంక్షేమం కోసం పది రోజుల పాటు ఎవరో ఒకరు దీక్షలో పాల్గొనాలని మసీదులో జాగరణకు ముస్లిం సోదరులను జాగ్రత్త చేశారు. కాగా జాగరణకు సంబంధించి బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్‌నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏ ఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలో ఎవరైనా ఒక మంచిపని చేస్తే వచ్చే పుణ్యం కన్నా 70 వంతులు అధికంగా వస్తాయని పలు మత గ్రంధుల్లో పేర్కొన్నారు.రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు.ఈ నేపధ్యంలో ఈ ఐదురాత్రుల్లోనూ మేల్కొనాలని నిర్ణయించి ఈ మేరకు ఆచరణకు జగ్రత్త చేస్తున్నారు..ఈ రాత్రుల్లో చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లె అలాఅలైహీ సొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.సంపదపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాల్సి ఉంటుందని దివ్యఖుర్ ఆన్ ఏనాడో ప్రకటించింది. కాగా ఫిత్రా అనగా ఒక మనిషికి సంబంధించి 80 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.

వీటిని కొందరు నిరుపేదలకు లేదా అరబ్బీ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తారు. శాంతి, సౌభ్రాతత్వం,సంక్షేమం ఉంటుందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు దేవుడు తన కరుణా కటాక్షాలను అందించే మాసంలోని చివరి పదిరోజుల దేవుని ధ్యానంలో గడపాలని సూచించారు. కాబట్టి ప్రతి ఒక్కరు దేవుడు తన కరుణా కటాక్షాలను అందించే మాసంలోని షబ్బె ఖదర్ రాత్రి అల్లాహ్ కోసం ధ్యానం చేస్తూ నమాజులు చేస్తూ దేవదూతల కరుణా కటాక్షలకు పాత్రులు కావాలని మత గురువుల ఉపదేశిస్తున్నారు.

**రేపటి నుంచి ఇతికాఫ్ దీక్షలు**



మసీదుల్లో ప్రార్థనలు జరుపుకుంటున్న ముస్లింలు

## అవ్వాతాతల ఆప్యాయతను మరువలేను,వారి ఆదరణే నాకు ముఖ్యం

### - సిఎం జగన్



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అయిదేళ్ళ తమ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్దిదారులు అందరకి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను సంతృప్త స్ధాయిలో అందించామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ఒక నిరంతర ప్రక్రియగా కార్యక్రమాలు చేసామన్నారు.అర్హత ఉంది నాకు సంక్షేమ పథకం అందలేదని,ఎవ్వరైన దరఖాస్తు చేస్తే వెంటనే పరిష్కరించామన్నారు.అవ్వతాతలు విషయంలో తమ ప్రభుత్వం ఎంతో అభిమానంతో వ్యవహరించిందన్నారు. ప్రస్తుతం " మేమంతా సిద్దం 'బస్సు యాత్రలో బిజీగా ఉన్న సీఎం జగన్ తన ప్రచార యాత్ర విశేషాలను ఎప్పటికప్పుడు ట్విటరు రూపంలో తెలియజేస్తున్నారు.నా యాత్రలో అవ్వాతాతల ఆప్యాయత మరువలేనిది.వారు తన కోసం వేచి ఉండి,ఆశ్శీస్సులు అందిస్తున్నారని తెలిపారువారికి భరోసా కల్పిస్తూ అండగా నిలిచిన ప్రభుత్వం మనది.,అవ్వాతాత సంక్షేమం కోసం వారికి ఇచ్చే పెన్షన్‌ను రూ.3000లకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం, మనం చేసిన మంచి దారి పొడువునా వారు చూపిస్తున్న అభిమానంలో కనిపిస్తుందని సీఎం జగన్ ఎక్స్‌లో ట్వీట్ చేసారు,ఆయన ప్రస్తుతం కర్నూలు జిల్లాలో బస్సు యాత్రను కొనసాగిస్తున్నారు.గత మూడు రోజులుగా తన మేమంతా సిద్దం బస్సు యాత్ర గురించి ట్విట్స్ చేస్తునే ఉన్నారు.వారితో ఇంటరాక్ట్ అవుతున్న సందర్భంలో మంచి ఫీడ్ బ్యాక్ లభిస్తుందంటున్నారు.

## శివయ్య సేవలో సంకటహార చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపధ్యంలో సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపధ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ద మైనది. శుక్రవారం 'సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపధ్యంలో బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు ఇఓ ముఖ్యఅతిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అందుబాటులోకి మరో నూతన రైలు మార్గం

### - నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం ప్రాజెక్టులో గుండ్లకమ్మ

### - దర్శి మధ్య 27 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ నిర్మాణం



**గుంతకల్లు రైల్వే, మార్చి 29 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మరో నూతన రైలు మార్గం అందుబాటులోకి వచ్చిం. నడికూడి-శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం ప్రాజెక్టులో భాగంగా గుండ్లకమ్మ-దర్శి మధ్య 27 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గాన్ని పూర్తి చేసి రైళ్ల రాకపోకలను రైల్వే శాఖ ప్రారంభించింది. ఈ నూతన రైలు మార్గం తెలుగు రాష్ట్రాల్లోని నడికుడి-శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్లే లైన్ ప్రాజెక్ట్‌లో అంతర్భాగం. ఈ మార్గంలో రైళ్లు గరిష్టంగా 75 కిలోమీటర్ల వేగతంలో నడిపేందుకు అనుమతించబడింది. నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ దక్షిణ మధ్య రైల్వే ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన ముఖ్యమైన, ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటి. ఇది ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పరిసర ప్రాంతాలలోని అనేక కొత్త ప్రాజెక్టులను రైలు నెట్‌వర్క్‌తో మొదటిసారి కలుపుతుంది. ఈ ప్రాజెక్టు 2011-12 సంవత్సరంలో 309 కిలోమీటర్లను చేపట్టేందుకు రూ.2,289 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే శాఖ మంజూరు చేసింది. రైల్వే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య 50 శాతం నిష్పత్తితో వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికతోపాటు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టు 5 దశల్లో అమలు చేయబడుతుంది : తొలి దశలో పిడుగురాళ్ల-శావళ్యపురం మ ధ్య 47 కిలోమీటర్లు, రెండోదశలో గుండ్లకమ్మ-దర్శి మధ్య 27 కిలోమీటర్లు, మూడో దశలో దర్శి-కనిగిరి 52 కిలోమీటర్లు, వెంకటగిరి-ఆల్తూరి పాడుల మధ్య 15 క ఇలోమీటర్లు, నాలుగోదశలో కనిగిరి-పామూరుల మధ్య 35 కిలోమీటర్లు, అట్లూరిపాడు-వెంకటాపురం మధ్య 43 కిలోమీటర్లు, ఐదోశలో పామూరు-ఓబులాయపల్లె-వెంకటాపురం 90 కిలోమీటర్లు, పిడుగురాళ్ల-శావళ్యాపురం మధ్య 47 కిలోమీటర్ల మ ఏర మొదటి సెక్షన్ ఇప్పటికే పూర్తి చేసి విద్యుదీకరణతోపాటుగా ప్రారంభించింది. నడికుడి-పిడుగురాళ్ల మధ్య బిబి నగర్-గుంటూరుతో కలిపే రైలు మార్గం ఇప్పటికే ఉంది. అలాగే శావల్యపురం-గుండ్లకమ్మ మధ్యగల సెక్షన్ గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంతో కలిపే ప్రస్తుత రైలు మార్గంలో వస్తుంది. ప్రస్తుతం గుండ్లకమ్మ-దర్శిమధ్య 27 కిలోమీటర్ల విస్తరణ పూర్తి చేసి ప్రారంభించడతో, నడికుడి-దర్శి మధ్య నిరంతరాయంగా 122 కిలోమీటర్ల రైలు మార్గం రైళ్ల నిర్వహణకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్లఓ రైలు నెట్‌వర్క్ విస్తరణ కోసం చేపట్టింది. ఇది విజయవాడ-చెన్నై మధ య ప్రస్తుత కోస్టల్ రైల్వే లైన్‌కు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ మార్గం కొన్ని సార్లు తుఫాను, వరదలకు గురవుతుంది. ఫలితంగా తీవ్రమైనది. రైలు ట్రాఫిక్ అంతరాయాలు ప్రతిపాదిత కొత్త మార్గం ప్రత్యామ్నాయ మార్గంగా పని చేయడమే కాకుండా, ఈ ఖనిజ సంపన్న బెల్ట్‌లో సరుకు రవాణాను సులభతరం చేస్తుంది. అతేకాకుండా గణనీయమైన ప్రయాణికుల రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే గుంటూరు, తిరుపతి దేవస్థానం పట్టణం మధ్య తక్కువ దూరంగల షార్ట్ రూట్ మార్గంగా ఉపయోగపడుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

## పిఠాపురం వారాహి విజయ భేరి

### - బహిరంగ సభకు ఏర్పాట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త :** జనసేనాని పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటన విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈనెల 30న (నేడు) పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు రామాలయం వద్ద జరిగే వారాహి విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ పాలొ ్గంటారని తెలిపారు. శనివారం మధ్యాహ్నం గంటలు 12.30 నిమిషాలకు గొల్లప్రోలు హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుండి పాదగయ పూజలు, పొన్నాడలోని బషీర్ బీబీ దర్గా దర్శనం చేసుకుంటారని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు నిర్వహించే ప్రార్థనలో పాల్గొంటా రన్నారు. అనంతరం చేబ్రోలులో జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు.

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 9న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం


### -17న శ్రీరామనవమి పర్వదినం



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 9వతేదీ మంగళవారం తెలుగు నూతన "క్రోధినామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో ఏప్రిల్ 9వతేదీ మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం చేస్తారు.ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఏప్రిల్ 17వతేదీ ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం కూడా జరగనుంది.

## ఏప్రిల్ 2న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం


### - ఉగాది ఆస్థానం ముందు మహాయజ్ఞం



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం క్రోధినామ(ఉగాది) పర్వదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 2వతేదీ మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఆ రోజు ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణ చేస్తారు. స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ప్రతి ఏటా ఆలయంలో ఉగాది ఆస్థానం, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు మంగళవారం రోజునే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

## శేషాచలం అడవిలో మళ్లీ చిరుత కదలికలు!

### - ట్రాఫ్ కెమెరాలో గమనించిన సిబ్బంది



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే శేషాచలంఅటవీప్రాంతంలోమళ్ళీ చిరుతపులి సంచారం మొదలైంది. వేసవిలో ఆహారం, నీటికోసం అడవిలో దారితప్పి జనావాసాల్లోకి వచ్చేస్తున్నట్లు అటవీశాఖ సిబ్బంది గమనించారు. అటవీప్రాంతంలో ఏర్పాటుచేసిన ట్రాఫ్ కెమెరాల్లో ఈ కదలికలు గుర్తించారు. నడకమార్గంలో మొదటిఘాట్‌రోడ్డుకు అనుసంధానమయ్యే కొన్నిచోట్ల చిరుత సంచారం ఉన్నట్లు సిసికెమెరాల ద్వారా టిటిడి గుర్తించింది. దీంతో అటు భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. టిటిడి కాలినడక భక్తుల భద్రతకు మరింతగా అప్రమత్తంకావలసిన అవసరం వచ్చింది. ఇదిలా ఉండగా శేషాచలంలో ఇప్పుడు,,,అప్పుడు కాదు....వరుసగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులపై చిరుతపులులు దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మూడేళ్ళక్రిందట కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు,ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులుకు గురి చేశాయి. గత ఏడాది ఆగస్టులో నడకదారిలో ఆరేళ్ళచిన్నారి లక్షిత పై దాడిచేసి దారుణంగా చంపితినేసిన విషాద ఘటన విదితమే. నడకదారి భక్తులకు భద్రత కల్పించేందుకు టిటిడి మరింత భద్రత సిబ్బందిని నియమించారు.

## వెంకన్న అభిషేకసేవలో పాల్గొనడం గొప్ప అనుభూతి

### - తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం



**తిరుమల, మార్చి 29ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి శుక్రవారం వేకువజామున నిర్వ హించే అభిషేకసేవలో పాల్గొని, స్వామివారిని కన్నులారా వీక్షించడం జీవితంలో గొప్ప అనుభూతిగా మిగిలి పోతుందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడ్ని వేడుకున్నట్లు చెప్పారు. శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన కృష్ణమోహన్‌రావు ఆలయంలోనికి చేరుకుని స్వామివారి విశేష అభిషేక సేవలో,విఐపి బ్రేక్‌దర్శనంలో పాల్గొన్నారు. అనంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి -సినీనటుడు రాజేంద్రప్రసాద్



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, సినీపరిశ్రమలో వారికి మంచి అవకాశాలు రావాలని కోరుకున్నట్లు సినీనటుడు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రజలకు శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు.


వార్త

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

-తిరుక్కురళ్

# మనిషి దోషమే!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు ఉన్న చోటనే ఎంపిక చేసుకొని నివాసం ఉండమన్నాడు సుమతీ శతకకారుడు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశప్రజలందరికి అందివ్వలేకపోతున్నారు. వేసవి వస్తుందంటే మంచినీటి సమస్య ముంచుకొస్తుందని ఆందోళన చెందడం పరిపాటిగా మారిపోయింది. సాగు నీటి సంగతి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గోదావరి, కృష్ణ లాంటి జీవనదులతోపాటు ఉపనదులు, చిన్న,చితక నదులు దాదాపు నలభైవరకు ఉన్నాయి.కానీ ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాల సాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. మరొక పక్క వర్షాకాలంలో కొన్నిప్రాంతాలు నగరాలను, గ్రామాలను ముంపునకు గురి చేసి ప్రాణాల మీదకు తెస్తున్నది. ప్రతి వానాకాలంలో వరదముంపు అనేక ప్రాంతాలకు భారీ నష్టం చేకూరుస్తున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలే కాదు దేశవ్యాప్తంగా మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చేపరిస్థితులున్నట్లు కన్పిస్తున్నాయి. దేశంలో దాదాపు నూటయాభైకిపైగా జలాశయాల్లో నీరు అడుగం టినట్లు వార్తలు అందుతున్నాయి. రెండువందల ఇరవైఒక్క జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడమే నీటి సమస్య తీవ్రరూపం దాల్చుడానికి కారణమని చెప్తున్నారు. కేంద్ర జలసంఘం పర్యవేక్షిస్తున్న నలభైరెండు జలాశయాల్లో కేవలం ముప్పైఏడుశాతం మాత్రమే నీరు మిగిలి ఉందని అధికార లెక్కలే చెబుతున్నాయి. గత యేడాది కన్నా ఇరవైతొమ్మిది శాతం, పదేళ్ల సగటు కన్నా పదహారు శాతం తక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఏదో కొన్ని ప్రాంతాల్లో తప్ప చిన్ననీటి వనరులన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, విజయనగరాధీశులు శ్రీకృష్ణ దేవరాయుల కాలం నుండి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రతాంబూలం ఇచ్చారనే చెప్పొచ్చు. వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమబద్ధీకరణ ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న చిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగు ద్వారా నీటిని మరో కుంటలోకి ఇలా వరుస కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులను నిర్మించారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, పాకాల, లక్కవరం,అలాగే ఖమ్మంజిల్లాలోని పాలేరు, ఆంధ్రప్రదేశ్‌లోని కంభం తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లు పడినా ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న ఆయకట్టు రైతులను భాగస్వాములను చేస్తూ నీటి వనరులను కాపాడుకునే వారు. మొత్తంమీద నాటి పాలకులు సాగు నీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్న నీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980 తర్వాత తగ్గిపోయిందని చెప్పొచ్చు. కానీ ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు వ్యత్యాసం పెరిగిపోయింది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణం. కుంటలు, చెరువులు, లోతట్టు భూములు నిరుపేదలకు సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనకు అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చినట్లు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనావాసాలు విస్తరించే కొద్దీకుంటల స్థానంలో ప్లాట్ల నిర్మాణం ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొక పక్క భూగర్భజలాల వాడకం పెరగడం, కుంటలు కనుమరుగు కావడంతో భూగర్భ జలాలు అడుగంటి నీటికొరత తీవ్రమైపోతున్నది. ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మార్చి చివరినాటికే తెలుగురాష్ట్రాల్లో మంచినీటికి కటకట ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. ఇదియేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారిపోతున్నది. భూగర్భజలాలమట్టాలు తగ్గడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల నుండి పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది.నీటి వృధాను కూడా అదుపు చేయలేకపోతున్నారు. పాలకులు చిత్తశుద్ధితో మంచినీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాలి.



ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.

షేక్‌స్పియర్



చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.

స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## ఓటు వేయడం తప్పనిసరి

త్వరలో జరగనున్న పోలింగ్‌లో పాల్గొనే తొలిసారి ఓటు వేసే ఓటర్లుకీలకం కానున్నారు. ఓటువేయనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 97.8 కోట్లు. కాగా అందులో కొత్త ఓటర్లే 1.90 కోట్లు ఉన్నారు. దీనిని బట్టి చూస్తే తొలిసారి ఓటు వేసే యువభారతం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నారని తెలుస్తోంది.తొలిసారి ఓటుహక్కు పొందిన యువత తమఓట్లను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ నాయకులను పార్లమెంటుకు ఎన్నుకొని 18వ లోక్‌సభకు పంపించడం ద్వారా తమ కోరికలు, ఆశయాలు నెరవేర్చే నాయకులను ఎన్నుకోగలిగితే ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగానిలువవచ్చు. కాబట్టి యువత స్తబ్దత వీడి వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పెరుగుతున్న యాచక వృత్తి

రోజురోజుకు యాచక వృత్తిలోకి యధేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతా రం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈవృత్తిని కొద్దిమంది మానేసి స్వయం కృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏదైనాం లేకుండా ఎవరు కూడా యాచకవృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

## ఉపాధి కల్పించాలి

వివిధ నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయడంతో,మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్‌విధించడంతో పేర్కొంది. కానివివిధ మనదేశంలోని జైళ్లలో ఖైదీలు ఉన్న జైళ్లలో అమలు కావడం లేదు.అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించాలి.

-ఎన్.రాజేష్, శంషాబాద్

## ఎవరు మంచివారు? ఎవరు చెడ్డవారు!

కొందరి మొహాల్లో అసలు నవ్వేకనబడదు. నవ్వటం అంటే ఏంటోతెలియని వారుఎప్పుడూ మోహంమాడ్చుకొని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తూ దగ్గరికి వెళితే కొడతారేమో అన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరంతో బారెడు గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో కసాయి కనకయ్యల్లా సినిమాల్లో విలన్ పక్కన ఉండే రౌడీ, గుండాల్లా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచివారిలాగా మొహంపై చక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కొందరు ఉంటారు. ఇలాంటి మొహాలలోని భావాలని, ఆకారాలని చూసి వారుమంచివారో, చెడ్డవారో అనుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేమీ కాదు అనర్హం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణ, అక్కరాపల్లి

## శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్నవాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది.ఒకప్పుడు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధ సామాగ్రి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు వాహనాల సైరెన్లు,హారన్లు,వాల్యూమ్‌లలో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా దానిని ఎవరూ పట్టించుకోవడంలేదు. శబ్దకాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

-జి. వేణు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ చక్ర'బంధం'లో దేవాలయాలు

**ధర్మకర్త అనే పదవి ఎంతపవిత్రమైందో, ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదత్తమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోంచేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమింగేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదారణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు.గతంలో ఎన్నో విదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీల నుండి బయటపడలేకపోతున్నారు. ఆస్తులను స్వాహా చేయడమే కాదు, హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళ ఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం మరొకపక్క నిరాటంకంగా తవ్వకాలు జరుగుతున్నాయి.ఇంత జరుగుతున్నా దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ అవసరం మేరకు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.దేవాలయాలకు చెందిన భూములెన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర అంశాల విషయంలో స్పష్టత లేదు. ఎన్నో దేవాలయ భూములకు సంబంధించి వివాదాలు దశాబ్దాల తరబడి న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. మూడేళ్ల క్రితం ఒక కేసు విషయంలో విచారణ చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం దేవాలయాలకు దాత లిచ్చిన భూములకు దేవుడే యజమాని అంటూ పూజారికి ఎలాంటి యాజమాన్యపు హక్కులుండవని స్పష్టమైన తీర్పు వెల్లడించింది. ఆలయాల ఆస్తులు కొందరు పూజారులు అనధికారికంగా విక్రయించకుండా ఉండేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ మధ్య ఆదేశాలు ఇచ్చింది.ఆలయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల నుంచి పూజారి పేరు తొలగించాలని రెండు సర్క్యులర్లను కూడా మధ్యప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దీనిపై కొందరు ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ విచారణ చేసిన జస్టిస్ హేమంత్ గుప్త,జస్టిస్ ఎ.ఎన్ బోపన్నలతో కూడిన ధర్మాసనంఆలయ భూములకు యాజమాని దేవుడేనని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రికార్డుల్లో ఓనర్‌షిప్ కాలంలో దేవుడి పేరు మాత్రమే ఉండాలని అలాగే అనుభవదారు కాలంలో కూడా దేవుడిపేరే ఉండాలంటూ తీర్పు చెప్పింది.ఆ తీర్పు ఆధారంగా గతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదిశలో అడుగులు వేసి ఆలయ భూములకు దేవుడి పేరిట పట్టాదారు పాసుపుస్తకం రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకొని ఆనాటి దేవాదాయ శాఖామంత్రి ఆలయ భూముల పరిరక్షణ కోసం వాటిని ధరణి వెబ్‌సైట్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో చేర్చాలని సూచించారు. దాదాపు రెండువేల ఆరువందల ఎకరాలకుపైగా భూమిని దేవుళ్లపేరుపై మార్చగలిగారు. కానీ కారణాలేమిటో,కారకులెవరో కానీ ఆ తర్వాత ఆ కార్యక్రమం అంత సజావుగా జరగడం లేదు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. గతంలోకి వెళ్లితే దేవుళ్ల ఆస్తును కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసుకునేందుకు అధ్యయనం చేసి ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పరిచారు.ఎలాంటి జీతభత్యాలు,లాభాపేక్షలు ఆశించకుండా దేవుడిసేవలో తరించాలనుకునే ఆశయాలున్న వారిని, భూవిరాళం సమర్పించుకునేవారిని ధర్మకర్తలుగా నియమించేవారు.వారు ఎంతో నీతినియమలు, నియమనిష్టలతో, భక్తి విశ్వాసాలతో, సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో అనుకరణీయంగా, ఆదర్శంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామరాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాలయ వ్యవస్థపై కూడా పడింది. వ్యక్తిగత గుణాలు, దైవచింతన వంటివి పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయయులను, కార్యకర్తలను ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం ఆరంభమైందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని తమ పరపతి పెంచుకునేవారు కొందరైతే, మరికొందరు ఆదాయవనరులుగా మార్చుకుంటున్నారు. దేవుడి భూములను ఆక్రమించుకొని స్వాహా చేసిన పెద్దలెందరో ఉన్నారు. కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైపోయాయి. ధర్మకర్తల మండలి గురించి త్రేతాయుగం నాటి కథను ప్రస్తావించాల్సిన అవసరం ఉందేమోననిపిస్తున్నది. రావణ సంహరణ అనంతరం రాముడు ప్రజారంజకంగా పాలిస్తున్న కాలంలో రాజసభకు ఒక శునకం వచ్చి తన కాలిని సేనాధిపతి విరగగొట్టాడని ఫిర్యాదు చేసింది. దానిపై నిజనిర్ధారణ చేసి న్యాయం చేయాల్సిందిగా తన నమ్మిన బంటు ఆంజనేయ స్వామిని (వన్‌మెన్ కమిషన్) శ్రీరాముడు ఆదేశించాడు. ఆంజనేయుడు సంఘటనాస్థలానికి వెళ్లి విచారణ జరిపాడు. ఆపదలో ఉన్నవారిని కాపాడమనే రాజజ్ఞా అమలు చేయడానికి తాను తొందరలో వెళ్తున్నానని ఆ సమయంలో రోడ్డుపై పడుకున్న కుక్కను పక్కకు జరగమని అభ్యర్థించినా లేవలేదని, ప్రధాని పక్కనుండి తీసుకువెళ్లే సమయంలో ఓ చక్రం శునకం కాలిమీదనుంచి పోయిందని, ఇందులో తాను కావాలని తప్పుచేయలేదని సేనాధిపతి తన వాదనను వినిపించాడు. అయితే అనారోగ్యం కారణంగా తాను లేవలేని పరిస్థితిలో ఉన్నానని శునకం ప్రతివాదనను విన్న ఆంజనేయుడు జరిగింది పొరపాటేనని, అందుకు శునకానికి వెయ్యి బంగారు నాణాలు సేనాధిపతి ఇవ్వాలని ఆంజనేయస్వామి కమిషన్ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఏకీభవించని శునకం సుప్రీంకోర్టు (శ్రీరాముని కోర్టు)కు అప్పీలు చేసింది. కుక్కవాదనను విన్న శ్రీరాముడు శునకం బంగారు నాణాలు ఏమి చేసుకుంటుందని, దాని కాలు పూర్తిగా నయమయ్యేవరకు సేనాధిపతి స్వయంగా సేవలు అందించాలని తీర్పు చెప్పారు.దానికి కూడా శునకం ఇదేమి తీర్పు అంటూ పెదవి విరిచింది.ఇంకేమి శిక్ష వేయమంటావు?ఉరి వేయమంటావా?అని రాముడు ప్రశ్నించడంతో ఉరికూడా చిన్న శిక్షే అంటూ ఆ కుక్క బదులివ్వడంతో శ్రీరామచంద్రమూర్తి విస్తుపోయారు. తన కోర్టులో ఉన్న శిక్షల్లో అతిపెద్దది ఉరిశిక్ష మాత్రమేనని,అంతకంటే పెద్ద శిక్షేమీ లేదని, ఉంటే చెప్పు, ధర్మబద్ధమైతే తప్పకుండా వేస్తామని హామీ ఇచ్చారు. అయోధ్య శివారులో దేవాలయానికి ఈ సేనాధిపతిని ధర్మకర్తగా వేయండని అభ్యర్థించింది. ఇచ్చిన మాట ప్రకారం శిక్షవేసిన అనంతరం అలాంటి కోరిక ఎందుకు కోరావని,అందులో ఆంతర్యమేమిటని రాముడుశునకాన్ని ప్రశ్నించాడు. తాను గత జన్మలో అదే ఆలయ ధర్మకర్తనని, విధి నిర్వహణలో ప్రతిరోజూ సాయంత్రం దేవాలయంలో దీపారాధాన చేయాల్సిన బాధ్యత తనకు అప్పగించారని, ప్రమిదలో నూనె పోసేటప్పుడు చేతులకు నూనె అంటేదని, ఆ నూనె గోడలకు పూస్తే మరకలు అవుతాయనే ఉద్దేశ్యంతో తన తలకు రాసుకునేవాడినని,దేవుడి నూనె తలకు పూసుకున్న పాపానికి పరిహారంగా ఇప్పుడు తనకు ఈ జన్మ సంప్రాప్తించిందని కుక్క వివరించింది. ధర్మకర్త అనే పదవి ఎంత పవిత్రమైందో,ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదాతమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోం చేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమిం గేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.

## ఒక్క మాట

# మత్తుకు చిత్తవుతున్న యువత

గడప రఘుపతిరావు

ఉడుకు రక్తం, ఉక్కు నరాలతో ఉరకలెత్తే యువతరమే ఏ దేశానికైనా సహజ వనరులను మించిన బలమైనసంపద. యువత ఆరోగ్యంగా, పటిష్టంగా సక్రమమైన మార్గంలో ఉన్నప్పుడు ఆ దేశం అభివృద్ధి సాధించడం చాలా సులభం.మన దేశంతోపాటు ప్రపంచంలో అభివృద్ధి చెందిన,అభివృద్ధి చెందుతున్న దేశాలను తీసుకుంటే ఎక్కడైనా యువతరానిదే కీలక పాత్ర. అధిక శాతం యువ జనాభాతో ప్రపంచంలోనే నవ యువదేశంగా కీర్తించబడుతున్న మనదేశం అభివృద్ధి దిశగా సాగుతోంది. అయితే అద్భుతాలను సృష్టించాల్సిన ఈ యువశక్తిఇప్పుడు మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల బారినపడి నిర్వీర్యంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా విద్యార్థి దశలో చెడువ్యసనాల బారినపడి, యువకులు, తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారు.కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో విచ్చలవిడిగా దొరుకుతున్న డ్రగ్స్, పెరిగిపోతున్న 'మద్యం' అలవాటు, వారి జీవిత గమ్యాన్ని పతనంవైపు నడిపిస్తున్నాయి. ఈమధ్య హైస్కూల్ స్థాయి విద్యార్థులు కూడా గంజాయికి అలవాటుపడ్డారనే వార్తను చూస్తే భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువతరం ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి ఉంది. మన తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో ఇప్పుడుఅందరినీ ఆందోళనకు గురిచేస్తున్న విషయం'డ్రగ్స్' మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేవీటికి అధిక శాతం మంది 'విద్యార్థులు' బానిసలుగా మారటం. సరదాగా స్నేహితులతో మొదలు పెట్టిన ఈ అలవాటు చివరకు వారిని బానిసలుగా మార్చి, పరువు ప్రతిష్టలను తీసి అర్థాంతరంగా జీవితాన్ని కోల్పోయే పరిస్థితికి తీసుకువస్తుంది. విద్యార్థులకు యువకులకు డ్రగ్స్‌ను మొదట తక్కువధరలో ఇచ్చి, అలవాటు అయిన తర్వాత ఎక్కువ ధరలకు అమ్మడంతో వాటిని కొనే స్తోమత లేక దొంగతనాలకు అలవాటుపడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నించి కటకటాల పాలైపోతున్నారు కొందరు యువకులు. కొన్నేళ్ల క్రితం వరకూ హైదరాబాద్ లాంటి పట్టణాలలో, కొన్ని విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్‌భూతం ఇప్పుడు శరవేగంగా విస్తరించి పట్నం నుండి పల్లెలకు విస్తరించింది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవారికి, విశ్వవిద్యాలయాల్లో కొంత మందికి పరిమితమైన ఈ డ్రగ్స్ సంస్కృతి, గ్రామాల్లోకి, పాఠశాల విద్యార్థుల వరకు రావడమే అందరికీ ఆందోళన కలిగిస్తోంది. ఈ మధ్య గ్రామాల్లో కొందరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ, అమ్ముతూ పోలీసులకు చిక్కడంతో డ్రగ్స్ వినియోగంతోపాటు గంజాయి వాడకమూ అధికంగా పెరిగిందనే అసలు విషయం బయటపడింది. కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూరకంగానే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయిస్తున్నారని, ఇటువంటి వాళ్ల వలలో చిక్కుకోకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ తల్లిదండ్రులుకూడా ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండడంవల్ల కొంతవరకైనా అరికట్టవచ్చునినిపుణులు అంటున్నారు. ఒక విద్యార్థి ఇంటినుంచి బయటకు వెళ్లిన దగ్గరనుంచి స్కూల్లో అతనేం చేస్తున్నాడు?స్నేహితులు ఎలాంటివారు? బయట ఏం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమేకానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదు. పిల్లలకుకష్టాలు తెలియకూడదని, అడిగిన వెంటనే, బైక్, పాకెట్‌మనీ ఇవ్వడంవల్ల విలాసవం తమైన లైఫ్ స్టైల్‌కు అలవాటు పడి, చాలా మంది విద్యార్థులు మరింత ఆనందంకోసం డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుతున్నారు.ప్రస్తుత సమాజంలోవిద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక చిన్న తప్పు అందమైన జీవితాన్ని నాశనం చేయకుండా ఉండాలంటే గంజాయి డ్రగ్స్, మద్యపానం వంటి వాటిని దగ్గరకు రానీయకూడదు.

# ముంపు నిర్వాసితులకు న్యాయం చేయండి!

పులిరాజు

రాష్ట్ర రాజకీయం గత నాలుగు నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారెజ్ (లక్ష్మీబ్యారేజ్) చుట్టూ తిరుగుతుంది. కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ చైర్మన్‌గా అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎన్‌డిఎస్‌ఎల (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) వేసి దర్యాప్తునకు ఆదేశించింది ప్రభుత్వం. మేడిగడ్డ డ్యామ్, రోడ్డు 19,20,21 పిల్లర్లు పగుళ్లు రావడంతో ప్రమాదాన్ని ముందే గమనించిన ప్రభుత్వం అందులో ఉన్ననీళ్లను కిందికి వదిలిపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. సుమారు 1850కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బ్యారెజ్‌పగుళ్లు రావడం చాలా బాధాకరం. చాలా పెద్ద ఆర్థికపరమైన నష్టం కూడా. నదిపైన నిర్మించిన ఏ ప్రాజెక్టు అయినా ప్రమాదం ఏర్పడితే అందులో నీటిని నదిలోకి వదిలిపెట్టి,కొంత ప్రమాదం నుంచి బయటపడవచ్చు. కొంత సమయం తర్వాత దానిని పునర్నిర్మించుకోవచ్చు.ఆ నిర్మాణంతో కొంత ఆర్థిక పరమైన నష్టం ఏర్పడుతుంది. కానీ గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతోనదులతో సంబంధం లేకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టు, అంతగిరి ప్రాజెక్టు మొదలైనవి నిర్మించడం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు లాగా భూమి మీద నిర్మించిన రిజర్వాయర్లకు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎంత నష్టం వాటిల్లుతుందో ఊహకందదు. గజ్వేల్ సమీపంలో నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు ఆర్/ఆర్ కాలనీలో ఇండ్లునాణ్యతకు ఆమడదూరంలో నిర్మించి నిర్వాసితులకు ఇస్తే వర్షం పడినప్పుడల్లా ఎప్పుడు కూలిపోయి చనిపోతామో అని బిక్కుబిక్కుమంటూ నిర్వాసిత ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇండ్లు నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఆఇండ్లు ఎప్పుడు కూలిపోతాయా అని భయపడుతున్నారు. అన్ని రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో ప్యాకేజీలో, స్ట్రక్చర్ వ్యాల్యూ, ఇండ్ల కేటాయింపు, ఓపెన్ ప్లాట్ల పంపిణీలో ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు కోట్ల రూపాయలు చేతులు మారినట్లు నిర్వాసిత గ్రామ ప్రజలు అంటున్నారు. కాబట్టి కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ఆర్ఆర్ కాలనీ ఇండ్ల నిర్మాణం, ఇండ్ల పంపిణీ, స్ట్రక్చర్ వ్యాల్యూ పంపిణీ, ఓపెన్ ప్లాట్ల పంపిణీపైన కూడా సిబిఐ చేత దర్యాప్తు చేయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయంచేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో వివిధరిజర్వాయర్ల నిర్మాణంలో గ్రామాలను, ఆప్రజల అస్తిత్వాన్ని,అడ్రస్సును కోల్పోయిన నిర్వాసితులు చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చెదిరిపోయి ఊరు కాని ఊర్లలో బిక్కుబిక్కుమంటూ కూలీలుగా మారి జీవిస్తు



న్నారు. గత ప్రభుత్వం చాలా సందర్భాల్లో నిర్వాసితులు చేసిన త్యాగం వెలకట్టలేనిది. వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు అటెండర్ నుండి ఐఎఎస్ ఆఫీసర్ వరకుఅన్నారు. నిర్వాసితులకున్యాయంగా రావాల్సిన పరిహారాలను అడిగితే ప్రభుత్వాధికారులు,రాజకీయ నాయకులు వారిఆస్తి నుండి వాటా అడిగినట్లుగా నిర్వాసితులను ఇప్పటికీ అవమానిస్తున్నారు. ఇప్పటికీ నిర్వాసిత ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మల్లన్న సాగర్ భూములను 2016లో సేకరించిన ప్రభుత్వం ఇప్పటికి కూడా న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నామని ముంపు గ్రామాల ప్రజలు ఏడుస్తున్నారు. ముఖ్యంగా సిద్ధిపేట జిల్లాలో సుమారు ముప్పైవేల ఎకరాల భూమిని సేకరించి నాలుగురిజర్వాయర్లను కట్టించారు.అందులో మల్లన్న సాగర్ 14 గ్రామాలు, కొండపోచమ్మ నాలుగు గ్రామాలు, గౌరవెల్లి ప్రాజెక్టు నాలుగు గ్రామాలు, రంగనాయక సాగర్ ఒక గ్రామంపూర్తిగా సుమారు 10వేలకుటుంబాలకున్యాయంగా రావలసిన నష్టపరిహారం ఇవ్వకుండా గత ప్రభుత్వం నమ్మించి బలవంతంగా పోలీసులను పెట్టించి వారి ఊర్లను ఖాళీ చేపించినారు.ఇప్పటికి కూడా ఆయా ముంపు గ్రామాల ప్రజలపైన కేసులు కొనసాగుతూనే ఉన్నాయి.మల్లన్న సాగర్ లాంటి రిజర్వాయర్లో బాధితులు వారికి న్యాయంగా రావలసిన నష్టపరిహారం కోసం కోర్టులో కేసులు పెడితే వారిని గత ప్రభుత్వం ద్రోహులుగా పరిగణించారు. అంతేకాకుండా రంగనాయక సాగర్,కొండపోచమ్మ సాగర్‌లో ఎకరాకు 12 లక్షల రూపాయల చొప్పునచెల్లించి,మల్లన్నసాగర్‌లో మాత్రం ఎకరాకు ఆరులక్షల రూపాయలు ప్రభుత్వంఇచ్చింది. భూమి విలువ కూడా సగానికిసగం తక్కువచేసి ఇచ్చిమల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్యాయంచేసింది. అన్ని రిజర్వాయర్ల నిర్వాసిత కుటుంబాలకు ఆర్‌ఆర్ ప్యాకేజీలు, ఇండ్లు,ఇంటివెనకాల ఉన్న భూములకు, ఇంకా పరిహారం రావాల్సిఉంది. అరవై ఐదు సంవత్సరాల నిండినఒంటరి మహిళలు ఒంటరి పురుషులకు ప్యాకేజీలు, అడుగులున్న ఇప్పటికీ ఇవ్వడం లేదు. నష్టపరిహారం రాక కొంతమంది మతిస్థిమితం కోల్పోయి వివిధ ప్రదేశాల్లో చనిపోయారు. కొంతమంది యువకులు మద్యానికి బానిసఅయ్యారు.గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిధిలో ఆర్‌ఆర్ కాలనీలో నిర్మించిన అందులో గుడి, బడి,స్మశాసన వాటిక కూడా ఇప్పటికీ నిర్మించలేదంటే అతిశయోక్తికాదు. 2016జులైలో ఇప్పటి ముఖ్యమంత్రి మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన యేటిగడ్డ కిష్టాపూర్‌లో రెండు రోజులు ముంపు గ్రామాలకు సంఘీభావంగా ఆనాటి టిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రెండుపంటలు పండే భూములను తీసుకోవద్దని,ఒకవేళ ప్రభుత్వం గనుకభూములను తీసుకుంటే బహిరంగ మార్కెట్ ధరలు ప్రతిఎకరానికి ఇవ్వాలని నిరాహారదీక్ష చేశాడు.కాబట్టి అన్నిముంపు గ్రామాల బాధితులు మా బాధలన్నీ ముఖ్యమంత్రిగారికి తెలుసు కాబట్టి ఇప్పటికైనా న్యాయంగా రావలసిన పూర్తినష్టపరిహారం,కొండ పోచమ్మ,రంగనాయకసాగర్‌లో భూములకు 12లక్షలు చెల్లించిన విధంగా మల్లన్న సాగర్ భూములకు కూడా 12లక్షలు పరిహారం ముఖ్యమంత్రి ఇస్తారని,ముంపు గ్రామాల ప్రజలపైన పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేస్తారని, అన్ని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆశతో ఉన్నారు.

# అవసరమైతే అగ్నిపథ్ పథకాన్ని మార్చేస్తాం

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తల్లో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. అయినా వెనక్కి తగ్గని కేంద్రం ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ విభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. అయితే మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ అగిపథ్‌కు సంబంధించి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనచేశారు. దేశ రక్షణ దళాల్లో యువతరం రావాల్సిన ప్రాధాన్యాన్ని వెల్లడించిన రాజ్‌నాథ్‌సింగ్ అగ్నివీర్ పథకాన్ని మరోసారి సమర్థిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఈ పథకాన్ని మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలు చేస్తున్న అగ్నిపథ్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్స్‌లో అవసరమైతే మార్పులు చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగ్నిపథ్ స్కీం కింద సాయుధ దళాలకు ఎంపికైనా అగ్నివీరుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. సైన్యంలో యువత ఉండాలని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఈ అగ్నివీర్ స్కీమ్ పట్ల ప్రస్తుత యువత ఉత్సాహంగా ఉందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. అగ్నివీరులు అంతా అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉన్నారని తాను నమ్ముతున్నట్లు రాజ్‌నాథ్ వివరించారు. ఈ అగ్నివీర్ పథకంలో భాగంగా అగ్నివీరుల భవిష్యత్‌ను సురక్షితంగా ఉంచేందుకు తాము అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైతే మరిన్ని మార్పులు చేసేందుకు కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా అగ్నివీర్ పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్ది మరింత పటిష్టంగా తయారుచేస్తామని పేర్కొన్నారు. అయితే రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిన అగ్నిపథ్ పథకానికి సంబంధించి రెండేళ్ల తరువాత ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ కేంద్రం ఈ ప్రకటన చేయడం ఎన్నికల గిమ్మిక్కే అని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ క్రమంలోనే ఈ ఎన్నికల్లో గెలిచి ఇండియా కూటమి అధికారంలోకి రాగానే తప్పకుండా అగ్నిపథ్ పథకాన్ని సమూలంగా మారుస్తామని తేల్చి చెప్పింది. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. ఆ అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన యువతీయువకులను అగ్నివీరులు అంటారు. వీరు కేవలం 4 సంవత్సరాల పాటు సర్వీసులో ఉంటారు. ఇందులోనే 6 నెలల శిక్షణా కాలంతో పాటు మూడున్నరేళ్ల ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. 4 యేళ్ల తర్వాత సర్వీసు నుంచి పదవీ విరమణ పొంది అనంతరం సాయుధ దళాల్లోనే కొనసాగేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం అగ్నివీరులకు కల్పించారు. దీనిపై అప్పట్లో దేశవ్యాపనతంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అయ్యాయి. అగ్నిపథ్ కింద ఎంపిక అయిన వారు కేవలం 4 ఏళ్ల సర్వీసులో ఉండాలంటూ కేంద్రం తీసుకువచ్చిన కొత్త విధానంపై త్రివిధ దళాల్లో చేరాలని సిద్ధం అవుతున్న యువత తీవ్ర ఆందోళనలు చేసింది.

## సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం

# 8యేళ్ల చిన్నారి మినహా 45మంది మృతి



**కేప్‌టౌన్, మార్చి 29:** సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉత్తర ప్రావిన్స్ లింపొపోలోని మమట్లకల సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 45 మంది చనిపోయారని దేశ రవాణాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో ఒక్కరు తప్ప అందరూ మృతి చెందినట్లు ప్రకటించింది. బ్రిడ్జి మీద నుంచి వెళుతుండగా బస్సుపై డ్రైవర్ పట్టు కోల్పోయాడు. దీంతో తొలుత బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొట్టిన బస్సుపై నుంచి కింద పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 46మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 8యేళ్ల ఒక్క చిన్నారి మాత్రం తీవ్రగాయాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బ్రిడ్జిపై నుంచి కింద పడి నేలను ఢీకొట్టిన తర్వాత బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. దీంతో ప్రమాదంలో మరణించిన కొందరి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మాడిపోయాయి. కొన్ని మృతదేహాలు శిథిలాల కింద చిక్కుకుపోగా మరికొన్ని చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటనా స్థలంలో రెస్క్యూ చర్యలు కొనసాగుతున్నాయి. బస్సు బోట్సువానా నుంచి మోరియా పట్టణానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఘటన వివరాలను బోట్సవానా అధ్యక్షుడితో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా పంచుకున్నారు. మృతుల కుటుంబాలకు ఇరుదేశాల అధ్యక్షులు సానుభూతి తెలిపారు. ఈస్టర్ వీకెండ్ నేపథ్యంలో వంతెనపై విపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని స్థానిక యాంత్రాంగం తెలిపింది. ప్రయాణికులు వెళ్లాలనుకున్న జియాన్ చర్చ్ ఆ దేశంలో ఉన్న పెద్ద చర్చిల్లో ఒకటి.





## జమ్మూ-శ్రీనగర్ హైవేపై ఘోర ప్రమాదం..

# క్యాబ్ కాలువలో పడి 10 మంది దుర్మరణం

**శ్రీనగర్, మార్చి 29:** జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ సమీపంలో క్యాబ్ కాలువలో పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న 10 మంది మరణించారు. క్యాబ్ ప్రయాణికులతో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురై కాలువలో పడిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు పోలీసులు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ ప్రాంతంలోని బ్యాటురీ చష్మా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న క్యాబ్ లోతైన గుంతలో పడిపోయింది. స్థానిక అధికారులకు ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, రాంబన్ నుంచి సివిల్ క్విక్ రెస్పాన్స్ టీమ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలోకి దిగిన బృందం సహాయక చర్యలు ప్రారంభించి మృతదేహాలను బయటకు తీశారు. మరోవైపు తెల్లవారుజాము నుంచే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 10 మంది మృతదేహాలను వెలికి తీశారు.

అయితే ఈ ప్రాం తం లో లోతైన కందకాలు, చీకటి, కుండపోత వర్షం కారణంగా రెస్క్యూ ఆపరేషన్ సవాలుగా మారుతోంది. మధ్యమధ్యలో కొంతసేపు సహాయక చర్యలు ఆగిపోయాయని తెలిసింది. రెస్క్యూ ఆపరేషన్‌లో అతిపెద్ద సమస్య వర్షం. దీని వల్ల రెస్క్యూ సిబ్బంది చాలా ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున 1.15 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు.

# అనర్హత వేటుతో పతుల స్థానంలో సతుల పోటీ

## బీహార్ నేతల్లో పెరుగుతున్న అధికారదాహం

**పాట్నా, మార్చి 29:** బీహార్‌లో రాజకీయాలు వింత వింతపోకడలను పోలి ఉంటాయి. అధికారం కోల్పోకుండా ఉండేందుకు తమ సమీపబంధువులు, లేదా తమ జీవితభాగస్వాములను రంగంలోకి దించుతున్నారు. 27 ఏళ్లక్రితం బీహార్‌లో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ పశుగ్రాసం కుంభకోణంలో జైలుకువెళ్లాల్సి రావడంతో ఆయన స్థానంలో భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిగా నియమించుకున్నారు. ఇపుడు బీహార్‌లో బాహుబలులుగా పేర్కొంటున్న ముగ్గురు శక్తివంతమైన నాయకులు తమ భార్యలను లోక్‌సభ బరిలోకి దించుతున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు స్థానిక సంస్థల్లో తమ భార్యలను గెలిపించుకుని అధికారాలను వెలగబెడుతున్నారు. గ్రామ అధిపతులను ముఖియాస్‌గా పేర్కొంటుంటారు. వీరి స్థానంలో ముఖియా భర్తలుగా వీరిని పిలుస్తుంటారు. 1997 జులైలో జైలుకు వెళ్లేముందే లాలూ ప్రసాద్ తన భార్య రబ్రీదేవిని సీఎం సీటులో కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లపాటు ఆమె బీహార్‌ను పాలించిన తర్వాత 2005 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు అధినేత నితీష్‌కుమార్ ఎన్డీయే భాగస్వామిగా ఆమె ప్రభుత్వాన్ని గద్దెదించి అధికారం చేపట్టారు. ప్రస్తుత బాహుబలులు అదే దారిలో తమ భార్యలు కూడా శక్తివంతులు కావాలని కోరుకుంటున్నారు.

మాఫియా డాన్‌గా మెలిగిన ఆనంద్‌మోహన్ సతీమణి లవ్లీ ఆనంద్ ఇప్పటికే ఎంపిగానే ఉన్నారు. ఇపుడు షియోహర్ నుంచి జెడియు టికెట్‌పై పోటీ చేస్తున్నారు. ఆనంద్ మోహన్ షియోహర్‌ను 1996, 1998 సం వత్సరాల్లో ప్రాతినిధ్యం వహించారు. అయితే 16 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత విడు దలయ్యారు. గోపాల్‌గంజ్ జిల్లామేజిస్ట్రేట్ జి.కృష్ణయ్య హత్య కేసులో ఆయన ప్రధాన నిందితుడగా జైలుకువెళ్లారు. ఆయన విడుదల కోసం నితీష్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం జైలు నియమావళిని సైతం మార్పులు చేసింది. అయినా కూడా మోహన్ ఎన్నికల్లో పోటీచేసేందుకు నిబంధనలు అనుమతించలేదు. రెండేళ్లకు పైబడిన శిక్ష ఉంటే ఆయన పోటీకి అనర్హులవుతారు. అదేనిబంధన వర్తింప చేసారు. మరో వ్యక్తి అవధేష్ మండల్. ఆయన భార్య భీమాభారతినిపూర్ణియాస్థానంనుంచి పోటీకి దించారు. ఆయన భార్య ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి పూర్ణియా లోక్‌సభ స్థానంలో ఆర్జేడి టికెట్‌పై పోటీచేస్తున్నారు. మండల్‌పై 12కిపైగా క్రిమినల్‌కేసులున్నాయి.

అలాగే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుష్వాహా కూడా తన భార్య విజయలక్షినమదేవిని సివాన్ స్థానంనుంచి జెడియు టికెట్‌పై పోటీకి దించారు. సిపిఐఎంఎల్‌లో కొనసాగిన కుష్వాహా సివాన్ మాఫియా డాన్ ఎంపి మహ్మద్ షాబుద్దీన్‌పై కేసు రిజిస్టరుచేయిచడంతో గెలుగులోకి వచ్చారు. 1997లో జెఎన్‌యు విద్యార్థినేత చంద్రశేఖం ప్రసాద్ హత్యకేసులో షాబుద్దీన్ నిందితుడుగా ఉన్నారు. ఆతర్వాత కుష్వాహా ఆర్జేడీలో చేరారు. ఉపేంద్ర కుష్వాహా ఆధ్వర్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా, జెడియుల్లో కొనసాగిన తర్వాత కుష్వాహా ఆర్జేడిలో చేరారు. ప్రస్తుతం శివాన్‌కు లోక్‌సభ జెడియు నేత కవితాసింగ్ పోటీలో ఉన్నారు. మాఫియాడాన్‌గా రాజకీయాల్లోకి వచ్చిన అజయ్‌సింగ్ భార్యే కవితాసింగ్. అదేవిధంగా జాముయి స్థానానికిగాను ఆర్జేడీ నేత ముకేష్ యాదవ్ తనభార్య అర్చనారవిదాస్‌కు సీటు సాధించారు. ఎల్జేపి రామ్‌విలాస్ అభ్యర్థి అరుణ్‌భారతిని ఆమె ఎదుర్కొంటారు. పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్‌కు స్వయానా ఆయన బావమరిది. ఇక్కడ అర్చన స్థానిక, స్థానికేతర నినాదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. అలాగే ఇక నవాడాలో కూడా శక్తిమంతునిగా కొనసాగుతున్న అశోక్ మహతో తన భార్య కుమారి అనితను ముంగేర్‌స్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేయిస్తున్నారు. ఇటీవలే మహతో అనితను వివాహం చేసుకున్నారు. 17 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత గత ఏడాదే ఆయన విడుదలయ్యారు. ఆయన పోటీకి అనర్హుడు కావడంతో తన భార్యను రంగంలోకి దించారు. ఇదే విధంగా ఇపుడు పతుల స్థానంలో సతులు బీహార్ రాజకీయ చిత్రంలో ఎక్కువ మంది కనిపిస్తుండటం విశేషం.



# కేజ్రీవాల్ కోసం మెసేజ్‌లు పంపండి

### వాట్సాప్ నంబరు షేర్ చేసిన సతీమణి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో అత్యంత అవినీతి, నియంత శక్తులకు వ్యతిరేకంగా తన భర్త పోరాడుతున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయనకు అండగా ఉండేందుకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ మేరకు మరో వీడియో సందేశం విడుదల చేసిన ఆమె, వాట్సప్ ప్రచారాన్ని ప్రారంభించారు. 'నా భర్త నిజమైన దేశభక్తుడు. కోర్టులో నిల్చుని నిజానిజాలన్నీ బయటపెట్టాలంటే చాలా ధైర్యం కావాలి. ప్రస్తుతం ఆయన నియంశక్తులను సవాల్ చేస్తున్నారు. ఇప్పుడు మనమంతా ఆయనకు మద్దతుగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే శుక్రవారం నుంచి మేం ప్రత్యేక డ్రైవ్ మొదలుపెడుతున్నాం. కేజ్రీవాల్ కోసం 8297324624 వాట్సప్ నంబరుకు మీ సందేశాలు పంపండి. అవన్నీ నేను ఆయనకు చేరవేస్తాను. మీ ప్రేమ, ఆశీర్వాదాలతో ఆయన ధైర్యంగా ఉంటారు' అని సునీత తన సందేశంలో వెల్లడించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌ను గురువారం ఈడీ అధికారులు కోర్టులో హాజరుపర్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా జడ్జి అనుమతితో సిఎం స్వయంగా తన వాదనలువినిపించారు. కేవలం నాలుగువాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. అటు సునీతకూడా గురువారం కోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన భర్త ఆరోగ్యంబాగాలేదని, ఆయనను ఈడీ అధికారులు వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## కేజ్రీవాల్ ఫోన్‌లోని ఎన్నికల వ్యూహాల కోసం..



### ఇడి ప్రయత్నాలు: ఆతిశీ

**న్యూఢిల్లీ, మార్చి 29:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై ఢిల్లీ మంత్రి, ఆప్ నాయకురాలు ఆతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ సంస్థ బిజెపి రాజకీయ ఆయుధంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఫోన్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ లోక్‌సభ ఎన్నికల వ్యూహాలను తెలుసుకోవాలని ఈడీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆతిశీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేజ్రీవాల్ కస్టడీ పొడిగించాలని కోరుతూ ఈడీ గురువారం కోర్టులో వినిపించిన వాదనల గుర్తించి ప్రస్తావించారు. 'మనీలాండరింగ్ దర్యాప్తు జరుగుతున్న 'మద్యం విధానం' 2021-22లో కొన్ని రోజులపాటు అమల్లో ఉంది. ఆ సమయంలో సిఎం ఉపయోగించిన ఫోన్ ఇప్పుడు లేదు. ప్రస్తుతం ఆయన వినియోగిస్తున్న మొబైల్‌ను కొన్ని నెలల క్రితమే తీసుకున్నారు. కానీ ఈకొత్త ఫోన్ పాస్‌వర్డ్‌లను ఈడీ అడుగుతోంది. దీన్ని బట్టి బిజెపి రాజకీయ ఆయుధంగా ఈడీ పనిచేస్తోందని రుజువైంది' అని ఆమె దుయ్యబట్టారు.

# బసీర్హాట్ బిజెపి అభ్యర్థి మహిళాకమిషన్‌కు ఫిర్యాదు

## వ్యక్తిగత గోప్యతకు టిఎంసి నేత భంగం కలిగించారని ఆరోపణ

**కోల్‌కత్తా మార్చి 29:** బెంగాల్‌లోని బసీర్హట్ బిజెపి అభ్యర్థి రేఖాపాత్ర తనపై టిఎంసి నేతలుతన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ వివరాలు వెల్లడించడంపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తనపై టిఎంసి అభ్యర్థిగా పోటీచేస్తున్న దేబాంశు భట్టాచార్య తన ప్రైవసీకి భంగం కలిగించారని ఆరోపించారు. అలాగే జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా ఆమె ఫిర్యాదులు చేసింది. టిఎంసి అభ్యర్థిగా తమ్లుక్ స్థానంనుంచి పోటీచేస్తూ పార్టీ సోషల్‌మీడియా సెల్ చీఫ్‌గా కూడా ఉన్న దేబాంశు తన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాలను బహిరంగ పరిచారని ఆరోపించింది. దేబాంశు తన ఫేస్‌బుక్ ఖాతాలో



టిఎంసి తన క్లయింటు ప్రైవేటు సమాచారం మొత్తం చెప్పారని, ఫోన్‌నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు, స్వస్థ్య సాథిస్కీం వివరాలు వంటి వాటితోపాటు దువారే సర్కార్ స్కీ వివరాలను కూడా ప్రకటించారని, తన క్లయింటు వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించినట్లు ఇవే ఆధారాలని చెపుతూ పాత్రా లాయర్ ఈ లేఖలు రాసారు. పాత్రా రాష్ట్రప్రభుత్వం నుంచి వస్తున్న అన్నీ పథకాలను లబ్ధిపొందారని 2021లో ప్రారంభించిన ఆరోగ్యబీమా కూడా పొందుతున్నారని దేభాంశు ఆరోపించారు. దువారే సర్కార్ పథకం కింద ఆమె వినియోగిస్తున్న కార్డును కూడా ప్రకటించారు. స్వాస్థ్యసాథీకింద, లక్ష్మీర్ భండార్‌కింద పథకాలను ఆమె లబ్ధిపొందారని దేభాంశు ఆరోపించారు. మహిళాకమిషన్, ఎస్సీ కమిషన్లు తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఫిర్యాదులుచేసారు. బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీలో షాజహాన్‌షేక్ అతని అనుచరులు చేస్తున్న ఆగడాలు, లైంగిక దాడులను తీవ్రంగా ప్రతిఘటించి, నిరసనలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రేఖాపాత్రకే బిజెపి బసీర్హట్ టికెట్ ఇచ్చింది. సందేశ్‌ఖాళీ ప్రాంతం ఈనియోజకవర్గ పరిధిలోనికే వస్తుంది.

# కాంగ్రెస్‌కు రూ.1700 కోట్ల పన్ను నోటీసులు



**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పార్టీకి ఐటి విభాగం మరోసారి నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత వివేక్ తంఖా శుక్రవారం వెల్లడించారు. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1700 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. తమపై ఐటి విభాగం ప్రక్రియను నిలిపివేయాలంటూ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం విశేషం. ఎలాంటి మదింపు ఉత్తర్వులు, పత్రాలు లేకుండానే గురువారం తాజా నోటీసులిచ్చినట్లు వివేక్ తంఖా ఆరోపించారు. ఇది అహేతుక, అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దీన్ని తాము చట్టపరంగా సవాల్ చేస్తామని పేర్కొన్నారు. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటి అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్యకాలానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా ఇదే కారణాలతో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ పునఃపరిశీలనకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటి విభాగం రికవరీ చేసింది.



# అజిత్ పవార్‌కు ఆరు సీట్లు

## కానీ షరతులు వర్తిస్తాయి!

**ముంబయి, మార్చి 29:** మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలకు భారతీయ జనతాపార్టీ తమ సీట్ల షేరింగ్ ఒప్పందంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి ఆరు సీట్లను ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే దీనికి కాషాయ పార్టీ ఓ షరతు విధించిందని చెబుతున్నారు. రెండుస్థానాల్లో బిజెపి తమ అభ్యర్థులను ఎన్‌సిపి ఎన్నికల గుర్తు కింద, ఒక ఎన్‌సిపి అభ్యర్థిని బిజెపి గుర్తు కింద పోటీ చేయించాలని ప్రతిపాదించినట్లుగా హిందుస్థాన్ టైమ్స్ నివేదిక పేర్కొంది. ఈ పరిణామం ఎన్సీపిలో అసంతృప్తిని రేకెత్తించింది. దీంతో మహాయుతి కూటమిలో మరోసారి సీట్ల కేటాయింపు చర్చలు అపరిష్కృతంగా మారాయి. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీసి కనీసం తొమ్మిది లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని భావించింది. దీంతో బిజెపి పెట్టిన నిబంధనలను అంగీకరించడానికి ఆ పార్టీ నాయకత్వం వెనుకాడుతోంది. అందుకే అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం జరుగుతోందని ఎన్సీపి నేతలు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో ఈసారి లోక్‌సభ ఎన్నికలు అయిదు దశల్లో ఏప్రిల్ 19, ఏప్రిల్ 26,మే 7, మే 20 తేదీల్లో జరగనున్నాయి. జూన్ 1న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.

## కమ్యూనిస్టులకూ తప్పని ఐటి నోటీసులు

### రూ.11కోట్లు చెల్లించాలని సిపిఐకి ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 29:** కాంగ్రెస్ పార్టీకే కాదు ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఆదాయపు పన్నుశాఖ డిమాండ్ నోటీసులు జారీచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి 1823కోట్ల నోటీసులు జారీచేసిన ఐటి శాఖ తాజాగా భారత కమ్యూనిస్టుపార్టీకి కూడా నోటీసులు జారీచేసింది. మొత్తం 11 కోట్లరూపాయలు చెల్లించాలని ఆదేశించింది. పాత పాన్‌కార్డు ఉపయోగించి కొంతకాలంగా పన్ను రిటర్నులు దాఖలుచేస్తున్నారని ఐటిశాఖ ఆరోపించింది. అయితే ఈ నోటీసులపై వామపక్ష పార్టీ న్యాయనిపుణులను సంప్రదించి పన్ను నోటీసులను సవాల్ చేయాలని నిర్ణయించింది. పార్టీ పాత కార్డు ఉపయోగించి రిటర్నులు దాఖలుచేస్తున్నదని గుర్తించిన ఐటిశాఖ పన్ను రిటర్నులతోపాటు జరిమినా కూడా భారీ మొత్తంలో విదించి మొత్తం 11 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. అదేవిధంగాకేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న బెంగాల్ అధికారపార్టీ తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడు సాకేత్ గోఖలే మాట్లాడుతూ తనకు గడచిన 72 గంటల్లో 11 ఐటి నోటీసులు జారీచేసారని ఆరోపించారు.

# ప్రధానిగా, మంచి తండ్రిగా వ్యవహరించడం కష్టం:

## బ్రిటన్ పిఎం రిషి సునాక్



**లండన్, మార్చి 29:** ఓ పక్క పలు సమస్యలు ఎదుర్కొంటున్న దేశానికి ప్రధానిగా వ్యవహరించడం.. మరో పక్క ఇద్దరు చిన్నపిల్లలకు మంచి తండ్రిగా ఉంటూ సమన్వయం చేసుకోవడం తనకు కష్టమైనపనిగా ఉందని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పేర్కొన్నారు. 'ద టైమ్స్' కోసం కన్జర్వేటివ్ పార్టీ మాజీ నేత విలియం హేగ్‌కు సునాక్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పందించారు. తన కుమార్తెలైన కృష్ణ(12), అనౌష్క (11)లపై దృష్టి సారించడానికి తగినంత సమయం తనకు దొరకడం లేదంటూఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. 'వాళ్లే నా ప్రపంచం అనుకునే ఇద్దరు కుమార్తెలు నాకున్నారు. ఓమంచి తండ్రిగా ఉండటం, సమర్థంగా విధులు నిర్వహించడంలో సమన్వయం సాధించడం చాలా కష్టం' అని సునాక్ వ్యాఖ్యానించారు. 'ప్రధానిగా విధి నిర్వహణకే ప్రాధాన్యమివ్వాలి. ఎందుకంటే అది అత్యంత ముఖ్యమైనది. యావత్తు దేశంతరఫున కర్తవ్య నిర్వహణ. దీంతో నాకుమార్తెలతో ఓ తండ్రిగా గడపాల్సిన సమయాన్ని కేటాయించలేక పోతున్నా. ఇది పెద్ద సవాలే. పనుల సర్దుబాటు కారణంగా కొన్ని బాంధవ్యాలను కోల్పోతున్నాను. ఇది చాలా కష్టమైనదే. విద్యుక్తధర్మ మంటే అలాగే ఉంటుంది' అని సునాక్ వివరించారు.

# ప్రధాని మోడీ, బిల్‌గేట్స్..'చాయ్ పే చర్చ'



**న్యూఢిల్లీ, మార్చి 29:** విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అయితే కృత్రిమ మేధతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ, టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ శుక్రవారం 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై వీరిద్దరూ చర్చించారు. 'సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. ఇందులో నేను నిపుణుడిని కాదు. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జి20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. కృత్రిమ మేధతో హిందీలో చేసిన నా ప్రసంగాన్ని తమిళంలోకి అనువదించాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోడీ తెలిపారు. దీనికి బిల్‌గేట్స్ బదులిస్తూ, 'కృత్రిమ మేధ వినియోగంలో మనం ప్రారంభ దశలో ఉన్నాం. మనం కష్టం అనుకున్నవి సులువుగా చేస్తుంది. తేలికని భావించే వాటిలో విఫలమవుతోంది. ఏఐ అనేది పెద్ద అవకాశం. దాంతో కొన్ని సవాళ్లూ ఉన్నాయి' అని అన్నారు. అప్పుడు మోడీ స్పందిస్తూ, 'డీప్‌ఫేక్ కంటెంట్ ఏఐతో సృష్టించారని గుర్తించడం చాలా అవసరం. అందుకోసం కంటెంట్‌కు వాటర్ మార్క్‌లు ఉంటే బాగుంటుంది' అని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఎవరూ దీన్ని తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నమో యాప్‌లో ఏఐ వినియోగంపై గేట్స్‌కు ప్రధాని అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో సెల్ఫీ తీసుకుంటే అందులో ఉన్న ముఖాన్ని గుర్తించి ఆ వ్యక్తి పాత ఫొటోలను రిట్రీవ్ చేస్తుందని చెప్పారు. తన ఫోన్‌ను గేట్స్‌కు ఇచ్చి నమో యాప్‌లో సెల్ఫీ దిగమని చెప్పారు. ఆ తర్వాత గతంలో వీరిద్దరూ దిగిన పలు ఫొటోలు రావడాన్ని ప్రధాని చూపించారు. 'డిజిటల్ రంగంలో భారత్ చాలా మార్పులు తీసుకొచ్చింది. నమో డ్రోన్ దీదీ పథకం విజయవంతంగా అమలవుతోంది. ఒకప్పుడు సైకిల్ నడపడం కూడా రాని మహిళలు, ఇప్పుడు పైలటర్లుగా, డ్రోన్లు ఆపరేట్ చేసే స్థాయికి ఎదిగారు. చిరు ధాన్యాల వల్ల అధిక ప్రయోజనం కలుగుతుంది. తక్కువ నీటితో ఎరువులు లేకుండా వీటిని సాగు చేయొచ్చు. దీంతో చిన్న రైతుల జీవితాల్లో మార్పులు వచ్చాయి. డిజిటల్ సాంకేతికతతో సామాన్యులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం లభిస్తుంది. ఒకప్పుడు ప్రభుత్వానికి, పేదలకు మధ్య అంతరం ఉండేది. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో నేరుగా ప్రభుత్వం నుంచే పేదవాడికి అన్నీ అందుతున్నాయి' అని బిల్‌గేట్స్‌కు మోడీ వివరించారు.

# టీడీపీ ఆవిర్భావంతోనే సంక్షేమం ఆరంభం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** టీడీపీ ఆవిర్భాం తర్వాత నుంచే సంక్షేమం ప్రారంభమైందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెంలోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శేషు, మండల ప్రెసిడెంట్ సాయిల సత్యనారాయణలు ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం చారిత్రక అవసరమని, నాశనమైన రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలన్న అందరికీ సంక్షేమం అందాలన్నా టీడీపీ గెలుపు అత్యంత ముఖ్యమన్నారు. చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కుక్కల మాధవరావు, నాయకులు బూసా సత్యనారాయణరెడ్డి, రాగాని రామకృష్ణ, గొల్లమందల శ్రీనివాస్, ఎలికే ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. తొలుత పలువురు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, వేగవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఆటపాలి రాము ఆధ్వర్యంలో



జరిగిన ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మండల కార్యదర్శి కుక్కల మాధవరావు, దూదిపాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

ఆగిరిపల్లి ,మార్చి 29 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం లో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం చర్చిలలో ఉపవాస ప్రార్థన చేస్తూ గడిపారు. మండలంలోని రాజవరం ఆర్సీఎం చర్చి లో ఆగిరిపల్లి విచారణ సహాయక గురువు సతీష్ వ్యాఖ్యానం చేస్తూ ఏసుక్రీస్తు ప్రభువు మానవాళి ప్రశ్నార్థమై ఈ లోకంలో ఒక సంపూర్ణ మానవునిగా దేవునిగా జన్మించి సాధారణ జీవితాన్ని 33 సంవత్సరములు కొనసాగించి మానవ రక్షణకు పాప విమోచనాలకై తన ప్రాణమును బలిగా అర్పించిన సందర్భమునే ఈనాటి పవిత్ర శుక్రవారం అని ,"శిలువ యాగమని"ఆనాడు కల్వరగిరి కొండకు ప్రభువును అన్యాయమైన అవమానాలతో తీసుకొని వెళ్లి శిలువ వేసి ఆనాటి కాలంలో అతి ఘోరంగా శిలువమానుపై మరణానికి గురిచేసిన కార్యాన్ని ఈరోజు ప్రపంచమంతటా కేథలిక్ క్రైస్తవులకు శిలువ యాగాన్ని జరుపుకుంటారు అన్నారు. ఎస్ ఎఫ్ ఎస్ చర్చి



విశ్వాసులు, రాజవరం గ్రామస్తులు వేష ధారణ చేసారు. శిలువ యాగం రాజవరం గ్రామంలో కొండపైన మొదలుకొని పిన్నమ రెడ్డిపల్లి నూగొండపల్లి, ఆగిరిపల్లి గ్రామాల యందు ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ చర్చి వరకుయాత్ర జరిపారు. విచారణ గురువు అల్లం ప్రతాపరెడ్డి, సహాయక గురువుఎస్ సతీష్ కుమార్, కన్యా స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

ప్రభాతవార్త-ఏలూరు : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏలూరు జిల్లాలో స్ట్రాంగ్ రూమ్ లు మరియు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకుగాను ఎంపిక చేసిన ఏలూరు సిఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సందర్శించారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్ కు వేరు, వేరు సముదాయాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత లేఔట్ ను సీఈఓ ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. ఇందుకు సంబందించిన వివరాలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సీఈవో కి వివరించారు. ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన భద్రతకు సంబంధించి జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఇతర పోలీసు అధికారులకు సీఈఓ సూచనలు చేశారు. తొలుత పోలింగ్ పూర్తయిన తరువాత వచ్చే ఈవీఎం, ఇతర స్టాట్యూటరీ సామాగ్రిని స్వీకరించేందుకు రిసప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని, త్రాగునీరు, టెంట్లు వంటివి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. వీరి వెంట జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఐటిడిఏ పీఓ ఎం.సూర్యతేజ, అసిస్టెంట్ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డీఓ ఎన్ఎస్.కె.ఖాజావలి,



వై. భవాని శంకరి, కె.అద్దయ్య, ఎస్డీసీలు ఎం. ముక్కంటి, కె.భాస్కర్, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కరుణామయుని మహాత్యాగమే గుడ్ ఫ్రైడే : కూటమి అభ్యర్థి కామినేని



కైకలూరు మార్చి 29 (ప్రభాతవార్త) :మానవాళి కోసం కరుణామయుని మహా త్యాగమే గుడ్ ఫ్రైడే అని మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండవల్లి ఆర్ సి ఎం చర్చ్ నందు జరిగిన గుడ్ ఫ్రైడే ప్రార్థనలో కామినేని శ్రీనివాస్ పాల్గొని శిలువ మోసి ఏసు ప్రభు త్యాగాన్ని కీర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం... ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశం అన్నారు.అనంతరం కైకలూరు చిన్న మసీదు దగ్గర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆత్మీయ ములాఖాత్ అయ్యి ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకున్నారు.

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం భువనేశ్వరి

నిడమర్రు ప్రభాతవార్త :రాష్ట్రంలో అరాచకపాలన ను దించడానికి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించడానికి బాధితులు ప్రజలు ముందుకు రావాలని భువనేశ్వరి పిలుపునిచ్చారు ఆమె చేపట్టిన నిజం గెలవాలి పర్యటనలో భాగంగా మండల కేంద్రం నిడమర్రు గ్రామం లో పర్యటించారు గతంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కారణంగా మనస్థాపం చెంది మరణించిన నిడమర్రు గ్రామానికి చెందిన గొర్రెల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి మూడు లక్షలు చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినప్పుడు ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే మద్దతుగా నిలిచాడని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని చిత్తుగా ఓడించి టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు ఈ పర్యటన లో విచ్చేసిన భువనేశ్వరి స్వాగతం పలికిన ఉంగుటూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు ,ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు , ఏలూరు పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ మరియు తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి సంభంగి రంగారావు సత్తినీడి నాని నిడమర్రు ఎంపీటీసీ



అంబళ్లభాస్కరరావు ఒదిసె రామ్మూర్తి జనసేన నాయకులు కార్యకర్తలు ఉంగుటూరు నియోజకవర్గ నాయకులు. పాల్గొన్నారు.

# తనిఖీల్లో నగదు స్వాధీనం

గణపవరం ప్రభాతవార్త మార్చి 29: గణపవరం సరిపల్లి గ్రామంలో పెట్రోల్ బంక్ వద్ద సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఇరువురు వాహనంలో 7 లక్షల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని నిడమర్రు సిఐ ఎం సుభాష్ అన్నారు ఆయన మాట్లాడుతూ ఇళ్ల రవీంద్రనాథ్ వాహనంలో 1,14700 వేగేశ్న కాశి వెంకట సుబ్బరాజు వాహనంలో 6,14,700 రూపాయలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు ఎలక్షన్ కమిషనర్ సూచనల మేరకు ప్రతి ఒక్కరు తాము ప్రయాణించేటప్పుడు 50 వేల రూపాయలు కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్తే సంబంధిత రసీదులు ఉండాలని ఎటువంటి రసీదులు లేని నగదును స్వాధీనం చేసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎల్ సరస్వతి గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# జంగారెడ్డిగూడెంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలోనూ, పలు గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ దేవాలయాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. స్థానిక ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో బహిరంగ శిలువ మార్గం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన రోడ్లు మీదుగా నిర్మల ఆసుపత్రి సమీపంలోని ఆర్సీఎం చర్చి వరకు శిలువ మార్గం కొనసాగింది. ఫాదర్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ శిలువ మార్గంలో వందలాది మంది క్రైస్తవులు భక్తిగీతాలు ఆలపిస్తూ ప్రార్థనలు చేస్తూ క్రీస్తు శిలువ శ్రమల పాటలను స్మరించారు. అనంతరం చర్చి ఆవరణలో క్రీస్తు శిలువపై మరణించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఫాదర్ కళ్యాణ్ కుమార్ ప్రసంగించారు. స్థానిక బోసుబొమ్మ సెంటర్లో క్రైస్తవ సోదరులు మానవహారంగా ఏర్పడి క్రీస్తును స్మరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ అమల రాణి, నిర్మల మెడికల్ హాస్పటల్ సూపరింటెండెంట్ సిస్టర్ డాక్టర్ బింటు ఫిలిప్, కన్య స్త్రీలు, ఉపదేశాలు, సంఘ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రేస్ మందిర్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధన

జీలుగుమిల్లి, మార్చి-29, ప్రభాతవార్త::ప్రపంచ క్రైస్తవ మానవాళి అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ గుడ్ ఫ్రైడే అని మండల కేంద్రం జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బి ఎజ్రా శాస్త్రి అన్నారు. శుక్రవారం గ్రేస్ మందిర్ లో శుభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రా శాస్త్రి నిర్మల శాస్త్రి మాట్లాడుతూ సర్వ మానవాళి పాపముల కొరకు యేసుక్రీస్తు కలువరి సిలువలో ఆయన ప్రాణం ను బలియాగంగా అర్పించారని అన్నారు. సర్వ పాపమును మోసుకొని పోయే గొర్రెపిల్ల యేసయ్య అని, ఈ మరణం త్యాగపూరితమైనదని అన్నారు. కలువరి శిలువపై వేలాడుతున్న యేసయ్యను ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకోవాలన్నారు. ఇంకా యేసయ్య సిలువలో పలికిన ఏడు మాటలను సంఘస్తులలో నుండి ఒక ఏడు మంది ఆ వాక్యములను చదవగా మరో ఏడుగురు ఆ వాక్యమును వివరించారు. మరో ఏడు మంది ఆ వాక్యములు కొరకు ప్రార్థనలు చేశారన్నారు. సంఘస్తులంతా ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ప్రత్యేకమైన ప్రార్థనలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మందిర్ సంఘస్తులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే: గూడాల

పాలకొల్లు (పోడూరు), మార్చి-29, ప్రభాతవార్త: పాలకొల్లులో ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాలకొల్లు వైకాపా అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు శుక్రవారం పాల్గిన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏసుప్రభు యొక్క శిలువ ను మోసి ప్రత్యేక ప్రార్థనా కూడికల్లో పాల్గొన్నారు. అనంతరం గుడాల గోపి మాట్లాడుతూ మానవాళి కోసం జీసస్ చేసిన త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అన్నారు. ఇతరులపై ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ శత్రువుల పట్ల క్షమ సహనం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా ఆయన మానవాళికి సందేశం ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమం లో క్రైస్తవ సోదరులు, వైస్సార్సీపీ



నాయకులు తదితరులు పాల్గొన్నారు.





వేముల దేవి ఈస్ట్ లో తండ్రి కుమారుల ప్రచార పర్వం. ఓవైపు ముదునూరు ప్రసాదరాజు మరోవైపు ఆయన తనయుడు ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ, రాధాకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు ప్రభాతవార్త నరసాపురం రూరల్

## భారీ సంఖ్యలో బీసీ యువత భీమవరం టిడిపిలో చేరిక

భీమవరం మార్చి 29 ప్రభాతవార్త : భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు జిల్లా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు నీలాతి రమేష్ యాదవ సాధికార సమితి రాష్ట్రసభ్యుడు కోండ్రు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గొలగాని రమేష్ 150 మంది బీసీ యువకులు తెలుగుదేశంపార్టీలో చేరారు.భీమవరంలోని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుక కార్యక్రమంలో గొలగాని రమేష్ మరియు వారి అనుచరులకు టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రతిపక్ష నేతగా ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మద్యం నిషేధం చేస్తానని నాసిరకం మద్యం గంజాయి డ్రగ్స్ సరఫరాతో యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శిస్తూ యువ నాయకులందరూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేలా కుటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టిడిపి రాష్ట్ర కోశాధికారిమంటే పార్థసారథి మాట్లాడుతూ భారీ సంఖ్యలో బీసీ యువకులను టిడిపిలోకి తీసుకువచ్చిన యువ నాయకుడు గొలగాని రమేష్ ను అభినందించారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి



షబీనా గంధం రాధా బిపద్మ నీలాతి రమేష్ కోండ్రు శ్రీనివాస్ యలమంచిలి శ్రీనివాస్ మల్లు గంగాధర్ గొల్లగాని దుర్గాప్రసాద్ ఐఏఎస్ యాదవ్ గంట త్రిమూర్తులు మద్దుల రాము, కోళ్ల నాగబాబు నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం - రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండే వేరు మాధవ నాయుడు

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం రాయి పేట కార్యాలయం లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అధ్యక్షతన తెలుగుదేశంపార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని స్థాపించారని మాజీ ఎమ్మెల్యే బండారు అన్నారు. రాజకీయ పార్టీలు అంటే అధికారం అనుభవించడానికి కాదు, ప్రజా సంక్షేమానికి పని చెయ్యాలనే ఆలోచన తో ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారని అన్నారు. దేశ రాజకీయాలతో పాటు రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నియంతృత్వ పాలన కొనసాగుతున్న తరుణంలో తెలుగు వారి గుండె చప్పుడు దేశ వ్యాప్తంగా వినిపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి టిడిపి తీసుకెళ్లిందని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి కోసం తెలుగు ప్రజల సేవలో తెలుగుదేశం పార్టీ నిమగ్నమైందని అన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ వుండాలనే కిలో రూపాయి బియ్యం, ప్రభుత్వ గృహాలు, అందించడంతో పాటు పేదవాడికి పెన్షన్ పథకం, మహిళలు ఆర్థికంగా నిలబడాలని డ్వాక్రా సంఘాలు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళిన ఘనత తెలుగుదేశం పార్టీకే మాత్రమే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. గత ఐదు ఏళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిందనిఅన్నారు. ఎన్డీఏ కూటమి తో మళ్ళీ తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్రంలో గద్దెనెక్కనుందని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. మరో రెండు నెలల్లో తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఆంధ్ర రాష్ట్రాన్ని నవ్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చి



దిద్దనున్నరని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తంగేళ్ళ నాగేశ్వరరావు, కొట్టు పండు, శింగంసెట్టి తాతాజీ, కొండేటి శ్రీను, చాగంటి రాము, రేవు ప్రభుదాస్, కడలి హనుమంత్, బోల్లంపల్లి వెంకట నారాయణ, మాంద్రు హేమలత, గాడి శివ గౌరీ, నడిపూడి కృష్ణ, అందే సత్యనారాయణ, సుంకర కృష్ణ, చినిమిల్లి యుగంధర్, గన్నవరపు శ్రీను, చాగంటి మల్లి, నరేంద్ర, పులపర్తి దత్తు, సాలపు కొండ, వల్లభ స్వామీ, తిరుమాని సుబ్బు, కాజా హేమ రెడ్డిం శ్రీను, పులపర్తి శ్రీధర్, సతీష్, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎమ్ కార్యక్రమం


అత్తిలి – మార్చి 29( ప్రభాత వార్త ):శనివారం మధ్యాహ్నం 11గంటల నుండి 12గంటల వరకు డయల్ యువర్ డి. యమ్. ప్రోగ్రామ్ జరుగుతుందని తణుకు ఆర్టీసీ డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన హైదరాబాద్ స్లీపర్ వెన్నెల సర్వీసు, తణుకు – తిరుపతి, తణుకు – విజయవాడ సర్వీస్ లపై తమ సూచనలు ఫిర్యాదులు తెలియపరచాలని కోరారు. తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించాలని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ కోరారు.

# తణుకులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



అత్తిలి– మార్చి 29( ప్రభాత వార్త):అసలైన అభివృద్ధి, సిసలైన సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని తణుకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు పట్టణంలోని టిడిపి కూటమి ఎన్నికల కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఎస్సీలు, బీసీలను ఎమ్మెల్యేలుగా మంత్రులుగా తీర్చిదిద్దిన పార్టీ టిడిపి అని ఆయన వివరించారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎన్టీ రామారావు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆరిమిల్లి రాధాకృష్ణ గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ పరిపాలన చేశారని ఆయన అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలుగుదేశం పార్టీ చెక్కుచెదరకుండా నిలబడటానికి చంద్రబాబు నాయుడు కృషి మూలమని ఆయన వివరించారు. ల్ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం కార్యకర్తలు పటిష్టంగా పనిచేసి టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తోట సూర్యనారాయణ, తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ ,అత్తిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆదినారాయణ, తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ ,ఇరగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, గండి రామకృష్ణ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి అబ్బు దాసరి లాజర్, షేక్ సుబ్రా సాహెబ్, ఆల్తి సత్యనారాయణ ,గుమ్మల హనుమంతు, తాతపూడి మారుతీ రావు, నల్ల భాస్కరరావు, కడియాల సూర్యనారాయణ పాల్గొన్నారు..

# 33శాఖలకు పోస్టల్ బ్యాలెట్లు: కలెక్టర్ సుమిత్ కుమార్



భీమవరం మార్చి 29 ప్రభాతవార్త :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో ఉంటూ పోలింగ్ రోజు ఓటు వేయలేని 33 నిత్యవసర సేవల శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారులి.త్వరలో రాష్ట్రంలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే 33 నిత్యవసర సేవలు అర్హతవున్న విభాగాల వివరాలను వెల్లడించిందన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఫారం 12 డి లను అందుబాటులో ఉంచాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొందన్నారు. ఇందుకోసం జిల్లాలో ఒక నోడల్ అధికారిని కేటాయించడం జరిగిందన్నారు. సదరు నోడల్ అధికారి సంబంధిత ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తెలియజేస్తారన్నారు.

# సామాన్యులకి అందుబాటులో ఉంటాను

### -10 ఏళ్ల కాలంలో భీమవరాన్ని ఎంతో అభివృద్ధి చేసా .. మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు



భీమవరం మార్చి 29 ప్రభాతవార్త :ప్రతి సామాన్యుడికి నిరంతరం అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే, జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పాల్కన్ నెస్ట్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 ఏళ్ల కాలంలో భీమవరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. టిడిపి జనసేన పార్టీలకు ప్రజల నుంచి ఎంతో ఆదరణ పెరిగిందని, జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకిత వచ్చిందని అన్నారు. పవన్ కోరిక మేరకు భీమవరం పోటీల్లో నిలబడ్డానని, భీమవరం, వీరవాసరం నియోజకవర్గంలో వేలకోట్లతో అభివృద్ధి చేశామని, మేము వచ్చిన తరువాతే భీమవరంలోఅన్ని సీసీ రోడ్లు వేశామని, పేదవారికి 9500 ఇల్లు నిర్మించి పూర్తి చేశానని, జగన్ ప్రభుత్వం రంగులు మార్చి ఎవ్వరికీ ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతితో నిండి పోయిందని, అభివృద్ధి శూన్యమని, జగన్ ప్రభుత్వం పిడ వదిలిద్దామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని, ముఖ్యమంత్రి చంద్రబాబుగా పవన్ నాయకత్వం వహిస్తారని, పోలవరం .. అమరావతి పనులు జరగాలంటే .. జగన్ పోవాలి .. కూటమి రావాలని అన్నారు. మా విజయం ఖాయమని, భీమవరంకు ఆక్వా యునివర్సిటీ తీసుకోవటానికి ప్రయత్నం చేస్తానని, జర్నలిస్ట్ లకు ఇల్లు స్థలాలు అందజేస్తామని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితిని ప్రజల్లోకి తీసుకుని వెళ్తామని అన్నారు. బలమైన ఆయుధం మీడియానేనని, మీ సహకారం ఎంతో అవసరమని అన్నారు. అంజిబాబు గెలుపే మన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో చెన్నమల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరాన్ని అభివృద్ధి చేస్తా - చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి, మార్చి–29, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో తనను గెలిస్తే పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని ములగలంపల్లి, టి గంగన్నగూడెం, పి అంకంపాలెం, కామయ్యపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఎద్దేవా చేశారు. ఎక్కడ రోడ్లు, డ్రైనేజీ నిర్మించిన దాఖలాలు లేవన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మునుపెన్నడు లేని విధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బాలరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గడ్డమణుగు రవికుమార్, టిడిపి నాయకులు నాలి శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి ఎన్టీఆర్



పెనుమంట్ర, మార్చి–29, ప్రభాతవార్త : తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్ టి రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం పెనుమంట్ర మండలం మార్టేరు లోని తేతలి రాజారెడ్డి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో తెలుగుదేశం జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోనికి వచ్చి పేదవాడికి కూడు గూడు గుడ్డ అందించాలనే లక్ష్యంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టుపెట్టి పాలన సాగిస్తుంటే దానికి చరమగీతం పాడేందుకు ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. 48వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తుందని శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సత్తి సాయి ఆదినారాయణ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సానుబోయిన గోపాలకృష్ణ, వెలగల బులి రామిరెడ్డి, గూడూరు మురళి పంచ గ్రామాల తెలుగుదేశం నాయకులు తేతలి రాజారెడ్డి, చిర్ల బాలాజీ రెడ్డి కోణాల శ్రీనివాసరెడ్డి, కర్రీ అచ్యుతరామిరెడ్డి, వెలగల మల్లికార్జునెడ్డి, నల్లిమెల్లి వివేకానంద రెడ్డి, కారేపల్లి భాస్కరరావు, రొబ్బి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగనాథరాజకు కృతజ్ఞతలు



పోడూరు, మార్చి–29, ప్రభాతవార్త: పోడూరు మండలం కవిటం గ్రామం కుక్కల సూరిబాబు ఆధ్వర్యంలో శ్రీరామ శెట్టిబలిజ యువజన సంఘం (కవిటం లాకు) శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించినందుకు గాను తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథ రాజును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ శెట్టిబలిజ యువజన సంఘ పెద్దలు, బొక్క సత్యనారాయణ, కేతా నాగరాజు, బిరుదుకోట్ల సుబ్రహ్మణ్యం, కేతా రామయ్య, కంది బోయిన నాగరాజు, జేపీ మాధవరావు, కేతా నాని, కడలి శివన్నారాయణ, బలం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర జనసేన ధర్మరాజు

ప్రభాత వార్త నిడమర్రు : ఉంగుటూరు మండల , జనసేన టీడీపీ, బీజేపీ శ్రేణులతో పాదయాత్రగా పెదనింద్రాకొలను గ్రామానికి చేరుకున్న ధర్మరాజు. రెండవ రోజున కొనసాగుతున్న ధర్మరాజు పాదయాత్ర ఉంగుటూరు నియోజకవర్గం ప్రజా శ్రేయస్సు కోసం తలపెట్టిన ధర్మరాజు మహా పాదయాత్ర 2వ రోజున నిడమర్రులో ప్రారంభమై పెద నింద్రాకొలను గ్రామానికి పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్రగా రావటం జరిగింది. పెద నింద్రకొలను గ్రామస్తులు ధర్మరాజు కి గజమాలతో స్వాగతం పలికారు. మార్గ మధ్యలో ఉన్న గ్రామాలలో పెద్దలు, యువత పూలతో, మహిళలు హారతులతో ధర్మరాజు కి ఘనంగా స్వాగతం పలికారు. తిరిగి పెద నింద్రకొలను గ్రామం ఎస్సీ పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం అక్కడనుండి నుండి ప్రారంభమై చిన నింద్రకొలను,రావులపర్రు, ఉంగుటూరు, చేబ్రోలు, గ్రామాల మీదుగా రాత్రి 8 గంటలకు కైకరం గ్రామానికి చేరుకోవటం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన – టీడీపీ – బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టకు ముస్తాబైన కోటపాడు రామాలయం



చాట్రాయి,మర్చి 29,ప్రభాతవార్త: చాట్రాయి మండలం, కోటపాడు గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన రామాలయం ప్రతిష్టకు ముస్తాబయింది. పురాతన రామాలయం ఉండగా అది శిధిలావస్థకు రావటంతో దాని స్థానంలో నూతన రామాలయాన్ని నిర్మించేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈనెల 28వ తేది నుండి 30 వరకు ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. ఈనెల28న విఘ్నేశ్వరుడు పూజతో ప్రతిష్ట కార్యక్రమానికి అంకురార్పణ జరుగుతుందని కమిటీ తెలియజేసింది.

# జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ముళ్ళపూడి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ముళ్ళపూడి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం సాయంత్రం వరకు జరిగాయి. రాత్రి ఎన్నికల ఫలితాలను ఎన్నికల నిర్వహనాధికారి పి.లక్ష్మణరావు ప్రకటించారు. ఉపాధ్యక్షురాలిగా వై.సుగుణకుమారి, ప్రధాన కార్యదర్శిగా విత్తనాల రాజు, సంయుక్త కార్యదర్శిగా కే.వెంకటేశ్వరరావు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా ఎస్.ఆనంద్, కోశాధికారిగా పి.పెద్దిరాజు, గ్రంథాలయ కార్యదర్శిగా డీకేవీ.ప్రసాద్, మహిళా ప్రతినిధిగా కే.రాజీవ్‌కుమారి ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణకు సహాయకులుగా గన్నిన శేఖర్, మేకల రామ్మోహన్‌రావులు ఎన్నికల అధికారి లక్ష్మణరావుకు సహకరించారు. నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ ముళ్ళపూడి శ్రీనివాసరావును, ఇతర కార్యవర్గ సభ్యులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అచ్యుత శ్రీనివాసరావు, న్యాయవాదులు ఉద్దండం ఏసుబాబు తదితరులు అభినందించి, సత్కరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ముళ్లపూడి శ్రీనివాసరావు, బీవీ.కృష్ణారెడ్డి, ప్యానల్ మధ్య తీవ్రంగా పోటీ జరిగింది. న్యాయవాది, మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు ఓటింగ్‌లో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం 2025 మార్చి 31వ తేది వరకు కొనసాగనున్నది.

# సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పుట్టిన తెలుగుదేశం 42వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను రావూరి కృష్ణ ఎగురవేసి, నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ నగర్, బుట్టాయగూడెం, లక్ష్మీనారాయణ థియేటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు రామ్‌కుమార్, మద్దిపాటి నాగేశ్వరరావు, నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతిలు జెండాలు ఎగురవేశారు. టీడీపీ విజయాలు గురించి స్థానిక నాయకులు తూటికుంట దుర్గారావు, జనసేన నాయకులు మేకా ఈశ్వరయ్య, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, పగడం సౌభాగ్యవతి, మారిశెట్టి బాల చిట్టెమ్మ, చిట్రోజు తాతాజీలు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. షేక్ ముస్తఫా, వలవల తాతాజీ, తూటికుంట రాము, షేక్ పీరూ, కొండ్రెడ్డి కిషోర్, గుమ్మడి ప్రసాద్, అల్లూరి రామకృష్ణ దత్తాత్రేయ, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణలు చేయడంలో దేశం పార్టీ - దేశంలోనే ఆదర్శం



ప్రభాతవార్త నరసాపురం : ఈ రోజు నరసాపురం నియోజకవర్గ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాఇ ఈ కార్యక్రమం నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు నర్సాపురం నియోజకవర్గ టీడీపీ సీనియార్ నాయకులు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికరా కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు సినీయర్ నాయకులు అధికారి అనంతరామారావు గుడాల సునీత కోలచన పద్మ .సావేత్రి తిరుమని శశిదేవి బొర్రా చిన్నయమ్మ బస్వాని నాగమణి పెమ్మడి శశిదేవి షేక్ యూనిస్ బేగం చెల్లబోయిన కనకదుర్గ పాల దుర్గా భవాని మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియార్ నాయకులు కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమనులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం

## - జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి



చాట్రాయి,మార్చి29, ప్రభాతవార్త : అన్న నందమూరి తారకరామారావు ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఉందని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ఎన్టీఆర్ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవమే నినాదంగా, సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళ అనే భావనతో, పేదవాడి కనీస అవసరాలైన కూడు,గూడు గుడ్డ కల్పించాలనే పవిత్ర లక్ష్యం తో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగు వాడికి గుర్తింపు తెచ్చి, తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను దశ దిశ లా వ్యాపింపజేసిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని మోరంపూడి కొనియాడారు. వైసీపీ అరాచక పాలనను అంతమొందించి జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అధికారంలోకి రావలసిన అవసరం ఉందని అయన ఉద్ఘాటించారు. అందుకోసం నూజివీడు నియోజక వర్గ జనసేన, బీజేపీ బలపరచిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థ సారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఫిరంగి పుల్లయ్య, తీర్థాల అబ్బుత రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరసా శ్రీను, గవర వెంకటేశ్వర రావు, దేసిన చెన్నారావు, మిద్దె చెన్నారావు, మోదుగు ముత్తయ్య, పరసా శ్వేత, దేశిన కృష్ణ, ఉండేలు రాములు, దేశిన అప్పారావు, గజవెల్లి హర్షిత్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ పేదవాడి గుండెచప్పుడే తెలుగుదేశం పార్టీ అని కొని ఆడారు. నాడు ఎన్టీఆర్తెలుగుదేశం పార్టీ స్థాపించకుంటే పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇంత మేలు జరిగేది కాదని చెప్పారు. మండలంలో చీపురుగూడెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొట్టు లక్ష్మణరావు, మందలపు జగదీష్, బొట్టు రామచంద్రరావుతదితరులు పాల్గొన్నారు.

# అండగా నిలబడ్డ, సేవకునిగా పనిచేశా: ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు (పోడూరు), మార్చి–29, ప్రభాతవార్త: పాలకొల్లు నియోజకవర్గ ప్రజలందరికి ఆపద సమయాల్లో అండగా నిలబడ్డ, సేవకుడిగా పని చేస్తున్నానని పాలకొల్లు ఎమ్మెల్యే, టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాలకొల్లు మండలం గొల్లవాని చెరువులో టిడిపి జనసేన బిజెపి శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ కోవిడ్, వరదలు, తుఫాన్,వంటి విపత్కర సమయాల్లో బాధిత ప్రజలతోనే గడిపానని, వైసిపి నాయకులు ఎక్కడున్నారో మీరే ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో కనిపించే వైసీపీ నాయకుల మాటలను నమ్మవద్దన్నారు. తాను పిలిస్తే పలికే వ్యక్తినని, ఎక్కడి నుంచో వచ్చిన వ్యక్తిని పిలవాలంటే 20 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రాంమోహన్ మాట్లాడుతూ గతంలో ఇదే తరహాలో వచ్చిన నాయకుడు మీకు అండగా ఉంటానని చెప్పి తెరమరుగయ్యాడని ఈ నాయకుడు అదే బాట పడతాడని జోష్యం చెప్పారు. మీ సేవకునిగా పనిచేసే నాకు మరొకసారి అవకాశం ఇస్తే ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ నియోజకవర్గాన్ని నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనుమత్స సాయిరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, జోగి బాలయ్య, జోగి ప్రసాద్, రేగులగడ్డ విష్ణు, కసకుర్తి బుల్లయ్య, సేవ మిత్ర సాధికార యువత సభ్యులు మరియు గ్రామ ప్రజలు, సాధనాల దుర్గ బాబు , పెనుమత్స శివరామరాజు, కాస ప్రదీప్, తమ్మిరెడ్డి తేజ పని, శిడగం సురేంద్ర, పితాని వెంకటేష్, తుల రామలింగేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో ఎన్నికల కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన సీఈవో ముఖేష్ కుమార్ మీనా



ప్రభాతవార్త–ఏలూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ను పరిశీలించేందుకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఏలూరు విచ్చేసారు. తొలుత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాలో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అందుకు సంబందించిన వివరాలను తెలియజేస్తూ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలు, పిర్యాదులకు సంబందించి వివరాలు కంట్రోల్ రూం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు చేరవేయబడుతుందని పిమ్మట అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అనంతరం సోషల్ మీడియాలో వచ్చే అంశాలపై సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ఏ విధంగా వాటిని పరిష్కరిస్తున్నదీ సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా పర్యవేక్షిస్తున్న ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్ పేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, మాధ్యమాలలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలు, సంబంధిత అంశాలను పరిశీలించి వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపడం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఈఓకి తెలిపారు. సి విజిల్ పర్యవేక్షక విభాగాన్ని ఆయన పరిశీలించారు.

## కొండేపూడి గ్రామంలో ప్రచారం చేపట్టిన స్వతంత్రఅభ్యర్థి వేటుకూరు శివరామరాజు



పాలకోడేరు ప్రభాత వార్త ( మార్చ్ 29 ): పాలకోడేరు మండలం కొండేపూడి గ్రామంలో ఉండి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా ఉండి మాజీ శాసనసభ్యులు వేటుకూరి శివరామరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన వెనకాల తెదేపా నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివరామరాజు ప్రతి ఇంటింటికి తిరుగుతూ గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు.

# ఎన్టీఆర్ ఒక మహోన్నత వ్యక్తి



పెనుమంట్ర, మార్చి–29, ప్రభాతవార్త: తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పితాని వెంకట్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆచంట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోనికి వచ్చి పేదవాడికి కూడు గూడు గుడ్డ అందించాలనే లక్ష్యంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా కిలో రూ. 2/- బియ్యం పథకం ప్రవేశపెట్టి అప్పట్లోనే పేదల ఆకలని నింపారన్నారు. ప్రతి వ్యక్తి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు జిల్లా అధికార ప్రతినిధి తమ్మినీడి ప్రసాద్ మండల అధ్యక్షులు కేతా మీరయ్య, బొక్క వెంకటనారాయణ, ఆచంట టౌన్ ప్రెసిడెంట్ నెక్కంటి ప్రభాకర్ రావు, ఎంపీటీసీ తమ్మినేడి పృధ్వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే 'లెజెండ్'

## బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ సెలబ్రేషన్స్‌లో బాలకృష్ణ

నటసింహ నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలిసి మూడు బ్లాక్‌బస్టర్స్ అందించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీ చంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి నిర్మించి లెజెండ్ .. వారి సెకండ్ కొలాబరేషన్‌లో 2014 మార్చి 28న విడుదలై ఆల్‌టైం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి 30న రీరిలీజ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో యూనిట్ లెజెండ్ బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించింది.. బాలకృష్ణ మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లోన్ల ఆయన ప్రతిరూపంగా



నిలిపిన దైవాంశ సంభూతుడు నా గురువు,దైవం నా కన్నతండ్రికి పాదాభివందనం అని అన్నారు.ఈ వేడుక సినిమా విడుదలకు ముందు జరుపుకునేలా పండగలాంటి అనుభూతిఇస్తుందన్నారు. మళ్లీ వందరోజులు జరుపుకుందామని అన్నారు. నిర్మాతలకు శుభాకాంక్షలు అని తెలిపారు. మంచి ఉద్దేశ్యంతో సినిమాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరిస్తారని అన్నారు. సినిమా రికార్డులు నాకు కొత్త కాదని, రికార్డులు సృష్టించాలన్నా, నేనే,, వాటిని తిరగరాయాలన్నా నేనే.. నా దర్శకుడు, కథ ఎంపిక, తోటి నటులు, సాంకేతిక నిపుణులు మీద నాకు గట్టినమ్మకం అని అన్నారు.సమరసింహారెడ్డి చిత్రం 30 కేంద్రాల్లో సిల్వర్ జూబ్లీ చేసుకుని దేశంలో కొత్త రికార్డులు సృష్టించిందన్నారు. 105 కేంద్రాల్లో వందరోజులు ఆడిన సినిమా నరసింహనాయుడు అని అన్నారు. 400 రోజులు నాలుగు ఆటలతో రెండుకేంద్రాల్లో ఆడి ఇండస్ట్రీలో ఆల్‌టైం రికార్డుగా నిలిచినచిత్రం లెజెండ్ అని అన్నారు. సినిమా అంటే వినోదమే కాదు.. ఒక బాధ్యత అని, నా ప్రతిసినిమాలో ఆ బాధ్యత తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, లెజెండ్‌ను ఇంత పెద్ద హిట్ చేసినప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సోనాల్‌చౌహాన్ మాట్లాడుతూ, ఇది చాలా ప్రత్యేకమైందని అన్నారు.. లెజెండ్ పదేళ్ల వేడుకు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. నా కెరీర్‌లో ఈమూవీ చాలా ముఖ్యమైందని, బాలయ్యగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపింది.


# మెగాస్టార్‌చే 'ప్రతినిధి 2' టీజర్ రిలీజ్

హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ చిత్రం ప్రతినిధి 2.. ప్రముఖ జర్నలిస్టు మూరినత దేవగుప్తాపు దర్శకత్వం వహించిన ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు... ప్రతినిది సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీ అయిన ప్రతినిధి 2



టీజర్‌నుమెగాస్టార్ చిరంజీవి శుక్రవారం ఆవిష్కరించారు.. టీజర్ చక్కటి సంభాషణలతో ఆకట్టుకుంది.. నారా రోహిత్ న్యూస్ రిపోర్టర్ పాత్రలో ఒదిగిపోయారు. తన ఇంటెన్స్ నటనతో పాత్రకు బలాన్ని తీసుకొచ్చారు. మూర్తి తన రైటింగ్, టేకింగ్‌తో ఆకట్టుకున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది ఏప్రిల్‌లో థియేటర్లలో విడుదల కాబోతోంది.

# విశ్వక్‌సేన్ చిత్రానికి 'మెకానిక్ రాకీ' టైటిల్ ఫిక్స్



గామి సక్సెస్‌తో దూసుకుపోతున్న యంగ్ హీరో విశ్వక్‌సేన్ శుక్రవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మైల్‌స్టోర్ విఎస్ 10 మూవీ మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ సరసన మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటి స్తోంది. ఈచిత్రానికి మెకానిక్ రాకీ.. అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్‌ను క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. పోస్టర్‌లోరాకీగా విశ్వక్ ఇమేజ్‌ను గమనిం చవచ్చు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ మాస్‌ను పవర్‌ఫుల్ అవ తార్‌లోప్రజెంట్ చేశారు. కామెడీ, యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ సాంకే తిక నిపుణులు పనిచేస్తు న్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫొటో లుక్: తమన్నా భాటియా

# అడివి శేష్ మూవీ కోసం షూటింగ్‌లో జాయిన్...

అడివి శేష్ జి2 చిత్రంలో బనితా సందు హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం అద్భుతమైన యాక్షన్‌గా ఉంటుంది.. ఇది బితాకు మొదటి పాన్‌ఇండియాచిత్రం.. ఇంతకుముందు అక్టోబర్,సర్దార్ ఉదం, తమిళ చిత్రం ఆదిత్య వర్మ వంటి చిత్రాల్లో నటించింది. గుజరాత్‌లో భుజ్‌లో జరుగుతున్న జి2 షూటింగ్‌లో బనితా సందు శుక్రవారం జాయిన్ అయ్యింది. ఈ



షెడ్యూల్‌లోఅడివి శేష్, బనితపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.. తెరపై వీరిద్దరి కెమిస్ట్రీని పంచబోతున్నారు. ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. బనిత మాట్లాడుతూ, జి2లోభాగం కావటం ఆనందంగా ఉందన్నారు.. తన పాత్ర ఇంతకు ముందు చేయని విధంగా చాలా కొత్తగాఉంటుందన్నారు. కాగా 2018లో వచ్చిన గూఢచారి చిత్రానికి హై ఆక్టేన్‌యాక్షన్ సీక్వెల్‌గా ఆరేళ్ల తర్వాత మళ్లీ సెల్యులాయిడ్‌లోకి వస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్‌ఆర్ట్స్, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్నారు.

# 'డియర్' రిలీజ్ డేట్



జివి ప్రకాష్,ఐశ్వర్యరాజేష్ జంటగానటిస్తున్న చిత్రం డియర్... ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రై.లికుచెందిన వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి , జి,పృధ్వీరాజ్ నిర్మించారు.. తెలుగు, తమిల భాషల్లో ఈసినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది.. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న , తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది.. ఈసినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలుచేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొం తం చేసుకుంది.. ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తు న్నారు. త్వరలో తెలుగు పాటలను విడుదల చేయనున్నారు. కాళి వెంకటన, ఇళవరసు,రోహిణి నటిస్తున్నారు.

# మేడమ్ టుస్సాడ్స్‌లో అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ



దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్.. ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెదిన వారి మైనపు విగ్రహాలను షోకేస్ చేసి మూజియం.. వారు ఇపుడు మన తెలుగు స్టైలిష్‌స్టార్‌గా మొదలై ప్రపంచ వ్యాప్తంగా ఐకాన్‌స్టార్‌గా పేరుతెచ్చుకునన అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో పెట్టారు. మీడియాతోపాటు చాలా మంది బన్నీ వాక్స్ స్టాట్యూని చూడటానికి వచ్చారు. తన నటనతో, డాన్స్‌తో ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుచుకుని, భారతదేశంలోనే ప్రఖ్యాత ఫిలిం అవార్డు అయిన నేషనల్ అవార్డును సాధించి, ఇపుడు ఐకాన్ స్టార్ వాక్స్ స్టాట్యూరూపంలో చిరస్థాయిగా నిలిచిపోయి.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. ఈ వాక్స్ స్టాట్యూ పర్ఫెక్ట్‌గా రావటం కోసం 200 రకాల కొలతలును అల్లు అర్జున్ నుంచి తను చేసే డాన్స్ మూవ్స్ నుంచి సేకరించటం జరిగిందని మేడమ్స్ టుస్సాడ్స్ దుబాయ్ జనరల్ మేనేజర్ సనజ్ కోస్లడ్ తెలిపారు. ఇప్పటివరకు సౌత్‌ఇండియా నుంచి ఏ ఒక్క యాక్టర్ వాక్స్ స్టాట్యూ కూడ దుబాయ్‌లో పెట్టలేదని అల్లు అర్జున్ ఏ మొట్టమొదటి



సౌత్‌ఇండియన్ యాక్టర్ అని అన్నారు. కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, తన వాక్స్ స్టాట్యూని తాను చూసుకుని, నిజంగా తనని తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉంది అని చాలా రియలిస్టిక్‌గాచేశారు..అంటూ ప్రశంసించారు.

# 'టిల్లు స్క్వేర్'కు ప్రేక్షకులు జేజేలు: యూనిట్

2022లో విడుదలై ఘన విజయం సాధించిన డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన టిల్లు స్క్వేర్ శుక్రవారం విడుదల బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటంచారు.. మలిక్‌రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ,సాయిసౌజన్య నిర్మించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ తమ సంతోషాన్ని



వ్యక్తం చేసింది.. సిద్దు జొన్నలగడ్డమాట్లాడుతూ, తనను నమ్మి ఇలాంటి కథను నమ్మి మంచి బడ్జెట్‌తోఈచిత్రాన్ని నిర్మించిన నాగవంశీ, చినబాబు గార్లకు థాంక్స్ అన్నారు. అదేవిధంగా త్రివిక్రమ్‌గారికి కూడా ధన్యవాదాలు అన్నారు.. థియేటర్లలో మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కారణమైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు. నాగవంశీమాట్లాడుతూ, ఈసినిమా వంద కోట్ల గ్రాస్ వసూలుచేస్తుందనే నమ్మకం ఉందన్నారు. సినిమాకు మంచి టాక్ వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, దర్శకుడు మల్లిక్‌రామ్, కళ్యాణ్ శంకర్, రవి అందోనీ, ప్రణీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీరంగనీతులు' ట్రైలర్ రిలీజ్

సుహాస్, కార్తీక్ రత్నం , రుహాని శర్మ, విరాజ్‌అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 11న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు, నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈచిత్రం ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో అజయ్ అరపాడ, శశాంక్, వెంకటేశ్వరరావు బల్మూరి, రుహానీశర్మ, ప్రవీణ్‌కుమార్, విరాజ్‌అశ్విన్, కార్తీక్ రత్నం, సుహాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఏప్రిల్



11న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు అన్ని విభాగాలను దగ్గరుంచి చూసుకున్నారని, మంచి అవుట్‌పుట్ వచ్చిందని, అందరికీ నచ్చేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకఉడు అజయ్ అరపాడ, దర్శకుడు ప్రవీణ్ కుమార్, కార్తీక్ రత్నం తదితరులు మాట్లాడారు.

# బరువు తగ్గించే నల్లబియ్యం



దక్షిణాది రాష్ట్రాలకే కాదు.. ప్రపంచంలోనే సగం మంది జనాభాకు బియ్యమే ప్రధాన ఆహారం. అయితే, ఇందులో లావు బియ్యం, సన్నబియ్యం, బాస్మతి రైస్, ఇడ్లీ బియ్యం, దంపుడుబియ్యం అంటూ ఎన్నో రకాల మార్కెట్లో ఉన్నాయి. వీటన్నింటినీ పక్కకు నెట్టి ఈ మధ్య ఆరోగ్యానికి మంచివంటూ నల్లబియ్యం వాడకం కూడా పెరిగింది. మరి ఇంతకీ దీని ప్రయోజనాలేంటో తెలుసుకుందాం ..

✦ సాధారణ బియ్యంతో పోల్చితే.. నల్లబియ్యంలో పోషకాలు ఎకువంటున్నాయి అనేక అధ్యయనాలు. పీచు, కీలక విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటంతో మధుమేహులు, బిపి ఉన్న వారూ వీటిని తినొచ్చు. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని అదుపు చేస్తాయి. అంథోసైనిన్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

✦ బ్లాక్ రైస్‌లో శక్తివంతమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ల్యూటిన్, జియాజాంథిన్ వంటివి అతినీలలోహిత కిరణాలు, కృతిమ వెలుగులు కంటికి హాని చేయకుండా కాపాడతాయి.

✦ ఈ బియ్యంలోని ప్రొటీన్లు, పీచూ, వల్ల అతిగా తినే అలవాటు అదుపులో ఉంటుంది. ఫలితంగా బరువూ తగ్గొచ్చట. నల్లబియ్యంలో యాంటీ ఆక్సిడెంట్లూ, పుష్కలంగా ఉండి.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌నూ, కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలనూ తగ్గిస్తాయి. తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ముప్పునీ సమర్థంగా ఎదుర్కోవచ్చు. □

# స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేస్తూ..

**వ్యవసాయం బాగుండాలంటే రసాయన ఎరువులు, పురుగుల మందులు ఎక్కువగా వాడాలి' అనే నమ్మకం బలంగా పాతుకుపోయిన గ్రామంలో సేంద్రియ వ్యవసాయం గురించి ప్రచారం చేస్తే ఎలా ఉంటుంది? పెద్దగా స్పందన కనిపించదు. అంగిసింగి అనే ఊళ్లో కూడా అచ్చం అలాగే జరిగింది. అయితే కృషిమిత్ర గీత వల్ల ఆ ఊరు మారింది. పచ్చనాకు పచ్చటి తోవలో నడుస్తోంది.**



పెళ్లయిన తరువాత అంగిసింగి (నయాగఢ్ జిల్లా-ఒడిశా) అనే ఊళ్లోని అత్తగారింట్లోకి అడుగు పెట్టింది గీతారాణి సత్పతి. అంగిసింగి అనేది వ్యవసాయ ఆధారిత గ్రామం. అయితే రైతులు మాత్రం ఎన్ని రసాయన ఎరువులు వాడితే వ్యవసాయానికి అంత మంచిది అనే ధోరణిలో ఉండేవారు. రైతులు పోటీపడి రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడడం వల్ల గ్రామంలో ఆస్తమా బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండేది. గీత పిల్లలు కూడా ఆస్తమా బారిన పడ్డారు. ఈ నేపథ్యంలోనే గీత కృషిమిత్రల గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది.

గ్రామాలలో పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కలిగించే స్వయం సహాయక బృందం సభ్యులను 'కృషిమిత్ర'గా మారింది. తక్కువ ఖర్చుతో పర్యావరణ హిత వ్యవసాయం చేయవచ్చు అనే నినాదంతో రైతుల దగ్గరకు వెళ్లింది గీత. రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల కలుగుతున్న నష్టాల గురించి వారికి వివరించింది. ప్రచారంతోపాటే తాను స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేయడం మొదలుపెట్టింది. రైతుల భార్యలను పొలానికి తీసుకువెళ్లి తాను ఆచారిస్తున్న పద్ధతులను పరిచయం చేసేది. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించేది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కాన్సెప్ట్‌తో గీత చేసిన సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకునేవారు. ఒకప్పుడు సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసే కృషిమిత్ర నేను ఒక్కరినే. నేను చేస్తున్న వ్యవసాయాన్ని గమనించిన తరువాత ఇప్పుడు చాలామంది మహిళలు కృషిమిత్రగా మారారు అంటుంది గీత. ఒకవైపు ఇంటిపనులు, పిల్లల పనులు చేసుకుంటూనే మరోవైపు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి వారికి అవసరమైన సలహాలు ఇస్తుంటుంది గీత. మొబైల్ ఫోన్ ద్వారా విజువల్స్, సమాచారాన్ని చేరవేస్తుంటుంది. గీత దినచర్య వేకువ జామునే మొదలవుతుంది. ఆగిపోయిన చదువును దూరవిద్య ద్వారా తిరిగి కొనసాగించాలని నిర్ణయించుకుంది గీత. ఒకప్పుడు ఆమెను నిరుత్సాహపరిచిన భర్త, గీత మాటల వల్ల గ్రామ వ్యవసాయ పద్ధతుల్లో వస్తున్న మార్పులు, రైతులు చూపిస్తున్న గౌరవం చూశాక భార్యకు వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నాడు.



**మా ఊరు ....** ఒకప్పుడు ఇంటికి మాత్రమే పరిమితమైన నేను కృషిమిత్ర స్వయం సహాయక బృందంలో చేరడం వల్ల వ్యవసాయం, పర్యావరణానికి సంబంధించిన ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. నాకు తెలిసిన విషయాలను చుట్టుపక్కల వారితో పంచుకుంటున్నాను. ఆమె, ఆశయాలనూ ఎప్పుడూ వదులుకోవద్దు. కాస్త ఆలస్యం అయినా ఫలితం తప్పకుండా వస్తుంది అని చెప్పడానికే మా ఊరే నిదర్శనం. గీతారాణి సత్పత్తి, కృషిమిత్ర. □

# వేసవిలో నీలిపచ్చని అందాలు !





ఎండలేమో మండిపోతున్నాయి. వేడుకలేమో ఆహ్వానిస్తున్నాయి. కాస్త మనల్ని ఇబ్బంది పెట్టే వ్యవహారమే! అలాగని సరదాల్ని పక్కన పెట్టేస్తాం కానీ. అలాంటప్పుడు తేలికగా మేనిని చుట్టేస్తూ.. చూపరులను కట్టేసే వాటికే కదా మన ఓటు! అందుకే నెట్ చీరల సందడి మొదలైంది. జింకల్లా చకచకా పరుగెత్తే అమ్మాయిలకు ఇవి తెగ నచ్చేస్తున్నాయి. వీటిల్లోనూ అన్ని రంగులూ కాదండోయ్.. పచ్చకే ప్రాధాన్యమిస్తున్నారు. వాటిల్లోనూ కలబంద, సీ గ్రీన్, ఆలివ్, లెమన్ గ్రీన్, టర్కోయిజ్.. అంటూ లేత, పేస్టల్ గ్రీన్ రకాలనే ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఎవైతనే తాజా లుక్‌ని ఇస్తాయన్న నమ్మకం మరి. ఇవన్నీ అలాంటి రకాలే! కట్‌దానా, రేషమ్, చికన్‌కారీ, ప్యాచ్ బోర్డర్ వర్క్, మగ్గం, జరీ, కార్డ్ వర్క్, సీక్విన్స్, కట్‌బీడ్స్, స్టోన్ ముత్యాలను జోడించుకొని భలే అందంగా ఉన్నాయి కదా! కాటన్, సింథటిక్ బ్లెండెడ్ నెట్ చీరలను ఎంచుకుంటే సరి. తేలికగా ఉంటాయి. ఊపిరి పీల్చుకోవడానికీ హాయి.. పెద్దగా నగల అవసరమూ ఉండదు. ఇంతకంటే ఈ కాలంలో ఈ తరం అమ్మాయిలు కోరుకునేది ఏముంటుంది చెప్పండి? అందుకే నచ్చిన వర్క్, కాస్త పెద్ద జుంకీలు..అంతే! వేడుకలకు సిద్ధం అనేస్తున్నారు. మీరూ ఇలాంటి వాటి కోసమే చూస్తున్నారా? ఇంకేం వసంతం విరిసినట్లున్న పేస్టల్ గ్రీన్ నెట్ చీరల కోసం వెతికేయండి మరి!









# మేలు చేసే మల్బరీ..

వేసవిలో విరివిగా దొరకే పండ్లలో మల్బరీ ఒకటి. వీటినే బింతపండ్లు అని కూడా పిలుస్తారు. ఈ మధ్య కాలంలో వీటికి గిరాకీ పెరగటం, రైతులకు లాభదాయకంగా ఉండటం వల్ల ఎక్కువ సాగు చేస్తున్నారు. వీటిని డ్రైఫ్రూట్‌లాగా కూడా ఉపయోగిస్తారు. ఎండిన 100 గ్రాముల బెర్రీస్‌లో 362 కెలొరీలు ఉంటాయి. ఇందులో ఉండే ఫైబర్, పెక్టిన్ జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. పేగుల్లో ఇమ్యునిటీ తగ్గటానికి కారణం ఫైబర్ తక్కువగా ఉండే ఆహారం తీసుకోవటమేనని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సి,కె ఉండటం మూలంగా మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో ఉండే బ్యాక్టీరియాని నిర్మూలించడానికి కూడా మల్బరీస్ చక్కగా దోహదపడతాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయులను సమన్వయం చేస్తాయి. కాబట్టి మధుమేహం ఉన్నవారూ తీసుకోవచ్చు. ఇతర దేశాల్లో మధుమేహానికి తయారు చేసే ఔషదాల్లో కూడా దీన్ని ఉపయోగిస్తారట. చార్మినార్ దగ్గర దొరికే వంటకాల్లో మల్బరీ క్రీం కూడా ఒకటి. దీన్ని మల్బరీలు, పాల మీగడ, పంచదారతో చేస్తారు. చార్మినార్ చూసేందుకు వచ్చిన పర్యటకులు దీని రుచి అమోఘంగా ఉంటుందని చెప్తుంటారు □



# పిల్లల్లో దురలవాట్లు -5

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**టేబుల్ మ్యానర్స్ సరిగా లేకపోవడం :** సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం : నోట్లో పెట్టుకొని మాట్లాడడం టి.వి. సెల్ చూస్తూ తినడం, అన్నం చిందరవందరగా పడేయడం, ఒక చోట కూర్చొని తినక తిరగాడడం, నోరు పెద్దగా తెరచి ఆహారాన్ని పెట్టుకోవడం వంటి చెడు ఆహారపు అలవాట్లు కుటుంబ పరిస్థితులు, ఒంటరి తనం, నొప్పి, భయం, కోపం, విచారం, బాధ, కేర్ లేకపోవడం వల్ల జరుగుతుంది. ఓపిగ్గా ఆహారన్నిఎలా నమిలి తినాలో తల్లిదండ్రులు నేర్పించాలి.

**సల్ఫర్ :** అన్నం తినకుండా ప్రశ్నలతో వేధిస్తూ ఉంటారు. వీళ్లు తరచూ తాగుతుంటారు. కుర్చీలో జీర్లబడికూర్చుంటారు. అసంతృప్తి, కోపం, చికాకు, మొండితనం ఎక్కువగా ఉన్న వారికిది మంచి మందు.

**సినా :** ఎప్పుడు ఏదో ఒకటి క్రొత్తది కావాలి. ఇచ్చినా కొంత సేపటికి విసిరి కొడతారు. తర్వాత మళ్ళీ ఆహారం కావాలని ఏడ్చే పిల్లలు, దొంగ ఆకలి, తిన్నా జీర్ణం కాదు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన వారు అనాథ పిల్లలు ఏవరైనా చిన్న మాటన్నా భరించలేకేడుస్తారు.

**సైలీషియా :..** వయస్సు తగినట్లు ఎంత తిన్నా ఒళ్ళు చేయని మెతక పిల్లలు, తినకపోతే తలనొప్పి, నిద్ర పట్టదు. వేడి పదార్థాలు తిండే విరేచనాలు, తినేటప్పుడు, రాసేటప్పుడు తప్పులు చేస్తుంటారు.

**కేమొమిల్లా :** కోపం, చిరాకు, విసుగుతో తల ఏడోకో, టేబుల్‌కో కొట్టుకొని ఏడుస్తారు. చల్లని పదార్థాలు కావాలంటారు.

**ఎబ్రోటినం :** పొట్ట ఉబ్బి కాళ్లు సన్నగా ఉంటాయి. ఆకలి ఎక్కువ. చిరాకుతో చిందర వందర చేస్తారు. నీరసంగా చర్మం ముడతలు పడి వదులుగా ఉంటుంది.

**పళ్ళు కొరకడం :** దీన్నే బక్సిజం అంటారు. ప్రతి 10 మందిలో ముగ్గురులో ఉంటుంది. ఇది గాఢ నిద్రలో, ఒత్తిడి, ఆందోళన, దంత, దౌడ సమస్యలున్నప్పుడు ఉంటుంది. నిద్రపోయేముందు స్నానం చేయించడం, బుక్స్ చదివించడం, కథలు చెప్పడం వల్ల రిలాక్స్‌గా నిద్రపోతారు.

**ఎ. సాంటోనినమ్ :** కడుపులో పురుగులున్నప్పుడు, కడుపునొప్పి, ముక్కు దురదతో కండరాల అదుర్లు, అస్థిమితంతో పండ్లు మారడం, బిగపెట్టడం చేసే వారికి ముఖ్యమైన మందు.

**బి. కెన్నబిస్ ఇండికా :** నోరు, పెదువులు ఎండుకుపోవడం వల్ల రాత్రిళ్ళు భయంతో, కలలతో పళ్ళు నూరడం, కండరాల అదుర్లుంటాయి.

**సి. ఫైటోలక్కా –** ఎక్కువగా పళ్ళు నూరడం పెద్దన తగ్గకపోతే దీన్ని వాడుకోవచ్చు. ఫెర్రం ఫాస్ 3 ఎక్స్ మరియు కాల్కేరియా ఫాస్ 3 ఎక్స్ మాత్రల్ని ఇవ్వాలి.

**కోపం, అబద్దాలాడడం, ఉద్రేక స్వభావం :** తప్పు చేసి తప్పించుకోవడానికి,కోరుకున్న దాన్ని పొందటానికి, ఎవ్వరితోనైనా కొట్లాడినప్పుడు, చేతకాని తనం, అసహమతతో ఇలా ప్రవర్తిస్తారు. వారి ప్రవర్తనని సరిదిద్దాల్సిన బాధ్యత తల్లిదంనరడులది, టీచర్లది.

**ఎ. స్టాఫిశాగ్రియా :** పిల్లలు పెద్దవారికి ఎదురుతిరగలేకకోపం, ఉద్రేకం, అవమానం వలన తమలో తామే కృంగిపోవుదురు. స్కల్‌లో టీచర్ శిక్షించనపుడు, ఎవరితోనైనా కొట్లాడినప్పుడు, సహించలేక, విచారం వల్ల ఒంటరిగా ఉండాలనుకోవడం, అబద్దాలు చెపుతారు.



**బి. మెడోరినమ్ :** అనుమానం, అసూయ, పోట్లాడే స్వభావం, కోపం, అల్లరి చేయడం వల్ల ఇతరులకు హాని చేయడం, అపద్దాలు చెప్పడం, భయం, అదుర్దా, కోపంతో మూడ్స్‌లో ఛేంజ్స్ ఉంటాయి.

**సి. నక్‌నసవామికా :** చిన్న చిన్న విషయాలకు కోపం, ఉద్రేకరితో ముండి పడతారు. తగాదాలాడే మనస్తత్వం. ఎదుటివారిని నిందించడం, విమర్శించడం, అబద్దాలు చెపనపడం, అతిశయం ఎక్కువ. చిన్నదానికి ఆందోళన పడే వారికిది మంచిమందు.

**డి. ట్యూబర్‌క్యులినమ్ :** అతి చంచలమైనవారు. స్వార్థపరులు. కోపంతో బండబూతులు తిడతారు. వస్తువుల్ని విసిరికొడతారు. స్వార్థపరులు అబద్దాలు చెపనపతారు. మొండితనం ఎక్కువ అనుకున్నది సాధించేవరకు క్రిందపడి ఏడ్చేవారికిది మంచి మందు.

**ఇ. అనాకిరనడయం :** కోపంతో నోటికి వచ్చినట్లు తిడుతుంటారు. ఏమి చేయాలో తెలియక అబద్దాలాడడం బాధపడుతుంటారు. ఇవేగాక ఇతర మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □

# భాషా నైపుణ్యాలు కీలకం

పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పడేపడే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపుణ్యాలు పెరుగుతాయని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలింది. కొంతమంది తల్లిదంనరడులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించినప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేటప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగుతుంట. □



# యముడి తీర్మానం

ఒక రాజ్యంలో మహారాజు బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించు కోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తిననన పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణమెవరననదియమలోకంలోచర్చనీయాంశమైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే-ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేదుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలివార్తలు,వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీచేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉననన ఈకథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి. □



ఆధ్యాత్మికం


# ఇంట్లోనే సహజ నిగారింపు

**ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.**

✦. బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్.. చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేసుత ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్‌వాష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.

3. నిమ్మ.. చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ ఎక్స్‌ఫోతొయేగట్డఇ పనొ చేస్స్తుఇ. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

✦. అరటి-తేనె.. బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాఉ.. నల్లమచ్చలనీ తగ్గస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి.



✦ నారింజ తొక్కలతో.. చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది. □




AUTO GEAR SHIFT | UNCOMPROMISED MILEAGE | NO CLUTCH PEDAL | THE REVOLUTIONARY AGS TECHNOLOGY | BIG SAVINGS

CELERIO ₹59 000* S-PRESSO ₹59 000*

CELERIO S-PRESSO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Celerio Petrol (AGS variant) & S- Presso Petrol (AGS variant). #As per JATO dynamic certificate dated 14th August 2023. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. For more details, please contact your nearest ARENA dealership. *Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offers valid for limited models and in select states only. Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. Images used are for illustration purposes only. Car colour shown may vary from actual body colour due to printing on paper. Black Glass shade on the car is due to lighting effect. Above offers are valid till 31st March 2024 or till stocks last, whichever is earlier.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.